Vol. V

No. 2

27th March, 1981.
(Friday)
6 Chaitra, 1903, S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

PAGES

Oral Answers to Questions. .. 141

Statement by the Minister for Power regarding enquiry in Nalgonda Debentures Case. .. 150

Statement by the Minister for Education.
re : Establishment of Krishna Devaraya University at Anantapur, .. 150

Oral Answers to Questions. .. 152

Short Notice Questions and Answers. .. 155

Calling Attention to the Matters of Urgent Public Importance
1. Cheating activities of the Commission Agent at Nizamabad Gunj. .. 165
2. Non-availability of life saving drugs round the clock. .. 169

Statement by the Health Minister :
re : Withdrawal of the case filed against Simhapuri Mahila Super Bazar, Nellore. ... 171

Government Bills :
1. A.P. Municipalities (Amendment) Bill, 1981. .. 173
2. The Hyderabad Municipal Corporations (Amendments) Amending Bill, 1981. .. 174

Annual Financial Statement (Budget) for 1981-82:
Demands ; Urban Development, Community Development, Labour and Employment, Relief and Rehabilitation, Housing. .. 174

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1982

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	..	Sri Kona Prabhakara Rao.
Deputy Speaker :	..	Sri A. Eswara Reddy.
Panel of Chairmen :	..	1. Sri Koratala Satyanarayana.
		2. Sri V. Sobhanadreeswara Rao.
		3. Sri N. Yetiraja Rao.
		4. Smt. Jeevarathnam Naidu.
		5. Sri B. Sitharamaiah.
Secretary :	..	Sri E. Sadasiva Reddy.
Joint Secretary :	..	Sri D. L. Narasimham.
Deputy Secretary :	..	Sri M. Ramanadha Sastry.
Assistant Secretaries :	..	1. Sri S. Purnananda Sastry.
		2. Sri Md. Ghouse Khan.
		3. Sri T. L. Balaram.
		4. Sri M. Viswanatham.
		5. Sri J. V. Ramana Murthy.
		6. Sri P. Bashaiah.
		7. Sri A.V.G. Krishna Murthy.
		8. Sri M.V. Hanumantha Rao.
		9. Sri K. Seshaiah.
Chief Reporter :		Sri Habeeb Abdur Rahman.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Twenty Fourth Day of the Eighth Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 27th March, 1981.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Sepaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Construction of Sports Stadium At Secunderabad

253—

*3028–Q.—Sri B. Machender Rao :—Will the Minister for Finance and Sports be pleased to state;

(a) the reasons for the delay in the construction of a stadium at Secunderabad;

(b) whether there is any proposal to construct a stadium of International Standard for Hockey at Secunderabad; and

(c) whether there is any proposal to consrtuct mini stadiums at taluk levels?

Minister for Finance (Sri G. Rajaram):—(a) Paucity of funds.

(b) Yes Sir. The A.P. Hockey Association is preparing plans and estimates.

(c) Yes Sir.

Sri B. Machender Rao :— Sir, the Minister is well aware that Late President of India, (V.V. Giri) laid the Foundation Stone five years back for the construction of sports complex at Secunderabad with the assistance of the Defence Forces. Now why the Defence Ministry is going back for the construction of the Stadium. What is the latest correspondence between the State Government and the Ministry of Defence?

Sri G. Rajaram :— Sir, it is a fact that Late Sri V.V. Giri laid the foundation stone on 26-8-1973 for a Sports Complex in that

* An asterik before the name indicts confirmation by the Member

area but because of paucity of funds and in the light of the fact that Government of India did not grant the matching grants and as the State Government's finance position we could not go ahead. Mean while we are trying to correspond with the Local Commandant Area authorities, who is leasing the land only for 30 years for this purpose. But the Sports Council wants it to be for 99 years and that is still under consideration.

Sri B. Machender Rao :—The Hon'ble Minister said that it will be Stadium of International standard. When will it be completed and whether that plans and estimates are prepared or not?

కె. వెంకట్రామమ్మ :— సి, కి అవును అన్నారు. కానీ ఎంత జరిగినా పట్టణాలలోను, సికింద్రాబాదు, హైదరాబాదులలోను జరుగుతున్నది. జిల్లాలలో తాలూకాలలో చేస్తామన్నప్పుడు బడ్జెటును కేటాయింపుచేశారా? ఎప్పుడుచేస్తారు?

(శ్రీ జి. రాజారాం :—ఈనాడు ప్రభుత్వం ఇంటనగరాలలోనే కాకుండా జిల్లాలలో, తాలూకాలలో కూడా ఆటలను ప్రోత్సహించడానికి ఒక కోటి రూపాయలు సహాయం చేసేందుకు నిర్ణయించి కలెక్టర్లకు తెలపడం జరిగింది. జిల్లా స్థాయి, తాలూకా స్థాయిలలో కూడా స్టేడియంలు కట్టాని నిర్ణయించుకుంటే— అక్కడ జిల్లా స్థాయిలో ప్రజలు ఇచ్చే విరాళాలకు అనుగుణంగా స్పోర్ట్సు కౌన్సిల్ డబ్బు ఇస్తుంది. ఈ సంవత్సరం రు. 11లక్షల 50 వేలు కేటాయించడం జరిగింది. కొన్ని జిల్లాలలో వారు ముందుకు వస్తున్నారు, జిల్లా స్థాయిలలో చేస్తున్నారు. ఎస్టిమేట్సు తయారు చేస్తున్నారు. అది కాగానే చేస్తాము.

(శ్రీ పూల సుబ్బయ్య:— రాష్ట్రపతి గిరిగారి చేత శంఖుస్థాపన చేయించి డబ్బు లేదనడం భావ్యమా ? ప్రభుత్వం ఈ విధంగా చేయకుండా తొందరలో నిర్మించి ఆ ఉద్దేశ్యం నెరవేరుస్తారా ?

(శ్రీ జి. రాజారాం:—కట్టకూడదు అనుకోవడం లేదు. కట్టడంలో ఆలస్యం అవుతున్నది.

SETTING UP OF 1000 POULTRY UNIT

254—

*5643-Q.— Sarvasri K. B. Siddaiah and A. Venkateswarlu:— Will the Minister for Animal Husbandry be pleased to state:

(a) whether it is a fact that the State Government have proposals for setting up of 1000 Poultry Units of 500 and 1000 layers;

(b) if so, the estimated cost; and

(c) when the proposal is likely to be materialised.

పశుసంవర్ధక శాఖామంత్రి (శ్రీ బి. రాందేవ్ :—

(ఎ) బలహీనవర్గాలకు చెందివుండి ఉపాధి కల్పనా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకొని వున్నటువంటి 1,000మంది చదువుకున్న నిరుద్యోగులకు లాభం చేకూర్చడం కొరకు 1979–80 సంవత్సరంలో ప్రత్యేక

ఉపాధికల్పన పథకాల క్రింద 500 కోళ్ళు, 1,000 కోళ్ళ గల కోళ్ళ పెంపకం కేంద్రాల సముదాయాలను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని 8-11-79 తేదీగల ఆర్థిక, ప్రణాళిక (ప్రణాళిక విభాగం—ప్రత్యేక ఉపాధి కల్పన పథకాలు) శాఖ ఎం. ఎస్. నెం. 72 జి. ఓ. లో మంజూరు చేయడం జరిగింది. అప్పటి ఏకీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం వర్తించే 84 బ్లాకుల పరిధిలో 500 కోళ్ళు గల యూనిట్లు ఏర్పాటు చేయవలసి వుంది. కాగా పారిశ్రామిక రంగం క్రింది కేంద్ర సబ్సిడీ పథకం వర్తించే 89 బ్లాకులలో 1000 కోళ్ళు గల యూనిట్లు ఏర్పాటు చేయవలసి వుంది.

(బి) 500 కోళ్ళు గల యూనిటు కయ్యే అంచనాఖర్చు సుమారు రూ. 25,000, 1000 కోళ్ళు గల యూనిటు కయ్యే అంచనా ఖర్చు రూ. 55,000 లు.

(సి) అమలు పరచే అధికారులైనటి జిల్లా కలెక్టరు, ప్రాజక్టు అధికారులు బ్లాకు అభివృద్ధి అధికారులు, పరిశ్రమల శాఖ జాయింటు డైరెక్టర్లు ఈ పథకాన్ని అమలు పరుస్తున్నారు.

(శ్రీ) కె.ఇ. సిద్దయ్య :—వెనుకబడిన వర్గాలవారికి వెయ్యిమందికి ఈ పథకం వినియోగించాలని 8-11-79న నిర్ణయించారు కదా. ఇప్పటికి ఎంతమందికి ఉపాధి కల్పన ఇచ్చారు? ఎన్ని యూనిట్స్ పెట్టారు?

(శ్రీ) వి. రాందేవ్ :—సంవత్సరం అయింది. 500 బర్డ్స్ వాటి విషయంలో 20 జిల్లాలలో 898 మందికి ట్రైనింగ్ ఇచ్చారు. 389 గ్రౌండ్ అయ్యాయి. వెయ్యి బర్డ్స్ వాటి విషయంలో వెయ్యి మందికి ట్రైనింగ్ ఇవ్వాలి 139 ట్రైనింగ్ అయ్యారు. గ్రౌండ్ కాలేదు. బ్యాంకులు అప్పు ఇవ్వలేదు. కరస్పాండెన్సు జరుగుతున్నది. ఇండస్ట్రియల్ డిపార్టుమెంటు వారు లెటర్ వ్రాసారు, 1981-82లో జరుపుతారు.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ :—145 మందికి ట్రెయినింగు ఇచ్చినప్పుడు గ్రౌండ్ కాలేదని అమలులోకి రాలేదన్నారు. బ్యాంకులు ముందుకు రావడం లేదు. అన్ని రంగాలలో కూడా పథకాలు తయారు కావడం బ్యాంకులు ముందుకు రాకపోవడం జరుగుతూ ఉంది. దీని నుంచి బయట పడే దానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తోందా? 8-40 a. m.

(శ్రీ) వి. రాందేవ్ :—ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వారు, ఫైనాన్సు డిపార్టుమెంటు వారు ప్రయత్నాలు చేస్తున్నారు. మాకు సంబంధించినంతవరకు ఇంప్లిమెంటింగు ఏజన్సీ పాలటీ కార్పొరేషను. When the Unit is grounded then only we come into the picture.

(శ్రీ) వి.వి. తిరుమలయ్య :—మేము ఎన్నో అమలు చేస్తున్నామని మంత్రి గారు చెపుతున్నారు. ఎక్కడెక్కడ అమలు అయినాయి? బ్యాంకులతో కన్సల్టు చేసి లోన్స్ ఇప్పించే ప్రయత్నము చేస్తారా? ఆఫీసర్సు ఒక సొసైటీ రిజిస్ట్రేషను చేసి పంపితే డబ్బు ఇస్తే చేస్తామని పెండింగులో పెట్టుకొని కూర్చున్నారు. దాని కోసం వెంటనే ఇన్స్యూ చేయడానికి మంత్రివర్యులు ఆదేశాలిస్తారా?

శ్రీ బి రాందేవ్ :—స్పెషల్ ఎంప్లాయిమెంటు స్కీము క్రింద ఇది, వేరే ప్రశ్న అది.

Including of 'Bariki' Caste in The List of S. Cs.

255—

*7758 Q.—Sri M. Omkar, Smt. G. Dhanasuryavathi and Sri M. Yerraiah Reddy:—Will the Minister for Social Welfare and Harijan Welfare be pleased to state:

(a) whether the caste 'Bariki' is included in the list of Scheduled Castes;

(b) the districts in which the said 'Bariki' caste people are residing with district-wise break-up;

(c) whether the Government are aware of the fact that some people in Kurnool district have been obtaining Bariki caste certificates fraudulantly and enjoying the benefits therefrom; and

(d) if so, the action taken thereon?

సాంఘిక సంక్షేమ- హరిజన సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ కె రంగారావు):—(ఎ) అవునండీ.

(బి) జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్‌లో 'బరికి' కులస్థులకి సంబంధించిన జిల్లా వారి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1.	శ్రీకాకుళం	2,968
2.	విశాఖ పట్నం	1,916
3.	తూర్పుగోదావరి	15
4.	చిత్తూరు.	1
5.	అనంతపురం	327
6.	కర్నూలు	2,759
	మొత్తం	8,016

(సి) లేదండీ.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం. ఓంకార్ :—'సి' కి లేదన్నారు. యస్. వెంకట్రామయ్య అనే ఆయన ఐ. ఏ. యస్. ఆఫీసరు శ్రీరామసాగర్ ప్రాజక్టులో స్పెషల్ కలెక్టరుగా పనిచేస్తున్నాడు. ఆయన ఫిషర్‌మెన్ జాతివాడు. అయితే 'బరికి'

కులం వేరుతో దొంగ సర్టిఫికేట్ పుట్టించుకొని ఆ ప్రయోజనం పొందడమే కాకుండా ఆయన చెల్లెలు యస్. విమల, ఆమె యం. బి. బి. యస్. డాక్టరు, ఆమె కొడుకు జి. లోకేంద్రనాథ్ యం. డి డిగ్రీ పొందబోతున్నాడు. ఈరకంగా జరుగుతున్నాయి. స్పష్టమైన ఎగ్జాంపుల్ ఇచ్చాను. దీని మీద విచారణ జరిపిస్తారా?

(శ్రీ) కె. రంగారావు :—ఈ విషయం తప్పకుండా నేను విచారణ జరిపిస్తాను. ఆ వివరాలు పెద్దలు ఓంకార్ గారు నాకు అందించినట్లయితే నేను డిపార్టుమెంటల్‌గా విచారణ జరిపించి తగిన చర్య తీసుకుంటాను

Regularisation of Services of Temporay Employees of Mining Complex at Kothagudem

256—

*5762 (R)–Q.–Sarvasri Ch. Kasaiah and P. Janaidhan Reddy:– Will the Minister for Mines be pleased to state:

(a) when the services of temporary employees of the Mining Complex at Kothagudem would be regularised and their pending payments are cleared; and

(b) the action taken by the Government on the representation given by the students?

విద్యా శాఖ మంత్రి (శ్రీ బి. వెంకటరామ రెడ్డి) :—

(ఎ) ప్రిన్సిపాలు నియమించిన 78 మంది శాశ్వతికి ఉద్యోగులలో 10 మంది ఉద్యోగులు ఇప్పటికే రెగ్యులరు ప్రాతిపదికమీద కొత్తగూడెం గనుల పాఠశాలలో పనిచేస్తున్నారు. విశ్వవిద్యాలయం వారు తమ 30–10–1980 తేదీగల ఉత్తరువులలో 41 మంది ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించారు. మొత్తంమీద 78 ఉద్యోగులకుగాను ప్రస్తుతం 51 మంది ఉద్యోగులు రెగ్యులరు ప్రాతిపదికమీద పనిచేస్తున్నారు. వారికి చెల్లించాల్సిన బకాయిలేమీ లేవని ఉస్మానియా విశ్వవిద్యాలయపు రిజిస్ట్రారు తెలియజేశారు.

(బి) విద్యార్థులు దిగువ తెలిపిన సౌకర్యాలు కావాలని కోరుతూ 1980 డిసెంబరులో ఒక వినతి పత్రాన్ని సమర్పించారు :—

(i) కళాశాలకు పెంచించిన రెగ్యులరు బడ్జెటును ఏర్పాటు చేయడం;

(ii) మైనింగు ఇంజనీరింగు కోర్సులలో ఒక భాగమైన రెండు నెలల ఆచరణాత్మక శిక్షణ, విద్యా పర్యటనల వలన విద్యార్థులకు అయ్యే ఆర్థిక భారాన్ని తగ్గించడం;

(iii) శిక్షణాకాలంలో ప్రతి విద్యార్థికి 300 రూపాయలు, శిబిరాలు పర్యటనల సమయంలో ఖర్చుల క్రింద రోజుకు 8 రూపాయలు ఇవ్వడం;

(iv) వినోద, సాంస్కృతిక సౌకర్యాలకై విద్యార్థుల సంఘానికి లే కళాశాలకు ఇతోధిక సదుపాయాలు కల్పించి ఆర్థిక సహాయం అం జేయడం;

(v) ప్రతి విద్యార్థికి నెలకు 250 రూపాయల చొప్పున స్కాలరుషిప్పు ఏర్పాటు చేయడం;

(vi) మైనింగు ఇ జనీరింగులో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సును ప్రారం భించటం;

(vii) మైనింగు కాకుండా ఇతర క్రొత్త సాంకేతిక కోర్సులను ప్రవే పెట్టడం;

(viii) ఆదివాసీ విద్యార్థులలోగల వివిధములైన ప్రతిభా విశేషాల కనుగొని వాటిని పెంపొందించేందుకు అవసరమైన సదుపాయా ఏర్పాటు చేయడం; ఈ విషయం పరిశీలనలో ఉన్నది,

(శ్రీ పూల సుబ్బయ్య :—పెంపరరీ ఉద్యోగులు ఎంత కాలం నుం ఉన్నారు? మిగిలిన పెంపరరీ వారిని కూడా శాశ్వతం చేయడానికి ప్రభుత్వ ఆలోచిస్తున్నదా? వారిచ్చిన రిప్రజెంటేషన్స్‌లో ఏవేవి ప్రభుత్వం ఆమోదించిం ఆమోదించినవి ఎప్పుడు అమలు చేస్తారు?

(శ్రీ బి. వెంకటరామరెడ్డి :—1976-77 ఎకడమిక్ ఇయర్, స్కూ స్టారు అయిన తరువాత వీరు పని చేస్తూ ఉన్నారు. మిగతా 51 మంది విషయ పరిశీలనలో ఉన్నదని విశ్వవిద్యాలయం వారు తెలియజేసారు.

Block Grant to Nagarjuna University

257—

7801 Q.-Sarvasri K. Satyanarayana and A.Lakshminarayana: Will the Minister for Education be pleased to state:

(a) the amount of block grant proposed to be given to t Nagarjuna University; and

(b) the amount released so far?

విద్యాశాఖమంత్రి (శ్రీ బి. వెంకటరామరెడ్డి):—(ఎ) రాష్ట్ర ప్రభుత్వ 1980-81 సంవత్సరానికి నాగార్జున విశ్వవిద్యాలయానికి రూ. 50.00 లక్ష బ్లాకు గ్రాంటును నిర్ణయించింది.

(బి) విశ్వవిద్యాలయానికి పూర్తి మొత్తం విడుదల చేయబడింది.

Introduction of Scouting as Compulsory Subject in B.Ed. Cours

258—

*5763 (R) Q.—Sri B.Sammaiah:—Will the Minister for Educati be pleased to state:

(a) whether there is any proposal with the Government to int duce scouting as compulsory subject in B.Ed. course;

(b) if so, it when it w be materialised;

(c) whether it is a fact that the Harijan boys will also be given a special scouts training like Girijan boys; and

(d) if so, when it will be materialised?

విద్యాశాఖమంత్రి (శ్రీ వి. వెంకటరామరెడ్డి):—(ఎ) అవునండీ.

(బి) ఈ ప్రతిపాదనకు ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలు సమ్మతించాయి. ఈ విషయంలో ప్రభుత్వం, రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలతో సంప్రదింపులు జరుపుతున్నది.

(సి) ఈ పథకం అమలు చేయబడినపుడు దాని పరిధిలోనికి అందరు విద్యార్థులు వస్తారు.

(డి) ఇది ఉత్పన్నం కాదు.

శ్రీ వి. సమ్మయ్య:— మంత్రిగారు వి.ఇ.డి. తరగతులలో స్కౌటింగును ప్రత్యేకంగా, నిర్బంధముగా పెట్టడానికి ఒప్పుకున్నామని చెప్పారు. అది ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో చెప్పలేదు. ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలు ఒప్పుకుంటే మిగతా యూనివర్సిటీల సంగతి ఏమిటి ? ఈ గిరిజన బాలురకు యస్.టి. హాస్టల్సులో తప్పకుండా స్కౌటింగు నేర్పిస్తున్నారు. హరిజన హాస్టల్సులోని పిల్లలకు కూడా స్కౌటింగు నేర్పించడానికి వారిని కూడా ఈ పరిధిలోకి తీసుకు వస్తారా ? హరిజన పిల్లలకు కూడా నేర్పిస్తే బాగుంటుంది.

శ్రీ వి. వెంకటరామరెడ్డి:— ఈ రాష్ట్రములో ఉండే విశ్వవిద్యాలయాలలో అన్నిటిలోనూ, హైస్కూలు, ప్రైమరీ స్కూల్సులో స్కౌటింగు కంపల్సరీ చేశామని మనవి చేశాను. వారు ఏ స్కూలులో చదివినా ఇది వర్తింపబడుతుంది. రాష్ట్రములో ప్రతి ఉపాధ్యాయుడు తను పొందినింగు అయ్యేటప్పుడు స్కౌటులో శిక్షణ పొందాలనే ఉద్దేశముతో ఈ కరిక్యులమ్‌లో అది ఒక భాగంగా చేయాలని మేము అనుకున్నాము. కాబట్టి ఈ విషయములో ఎప్పుడు ఆలసత్వం ఉండదు. తప్పకుండా శ్రద్ధ వహించి అన్నీ చేస్తాము, అందరూ కూడా కవర్ అవుతారు.

శ్రీ యన్. యస్. యన్. రెడ్డి:— వి. ఇ. డి. ట్రెయినింగు కోర్సులలో స్కౌటింగు కాకుండా రెడ్ క్రాస్ ట్రెయినింగు, ఫస్టెయిడ్, సైడింగు ఇవి కూడా అవసరం. కాబట్టి ప్రత్యేకంగా 10 రోజులు వేరే ట్రెయినింగు, ఇచ్చే విషయం ఆలోచిస్తారా ? ఉపాధ్యాయులకు ట్రెయినింగు ప్రత్యేకంగా అవసరం లేదు. విద్యార్థులకు లాభదాయకంగా ఉంటుంది కాబట్టి ఇవికూడా ఆచరిస్తారా ?

శ్రీ వి. వెంకటరామరెడ్డి:— గౌరవ సభ్యులు చేసిన సూచనకు సంబంధించిన వివరాలు ఏమైనా ఉంటే నాకు నోట్ ఇస్తే తప్పకుండా పరిశీలిస్తాను.

Payment of Gratuity To Project Workmen

259.—

*7731-Q.—Sri Poola Sobbaiah:—Will the Minister for Labour and Civil Supplies be pleased to state:

(a) whether it is a fact that every project workman is entitled for the payment of Gratuity as per the provisions of the Shops & Establishment Act;

(b) whether it is a fact that Supreme Court decided to implement the provision in a case in 1979 (SC 1981)

(c) whether it is also a fact that the Government pleader, Hyderabad gave the same opinion to the Chief Engineer, Srisailam Project; and

(d) if so, the action Government propose to take in this regard?

Sri A. Veerappa:—(a) The A. P. Shops and Establishment Act 1966 is not applicable to the 'Establishments under Govt. including Projects. The payment of Gratuity Act, 1972 came into force on 16-9-72; and is applicable to all workcharged employees recr ted on or after the said date according to the orders issued in Feb.uar 1978. In respect of workcharged employees recruited prior to 16-9-72, orders were issued to the effect that the benefits under A.P. Re ing and Invalid Gratuities (Non Pensionable Establishment Rules, 194 or the benefits under the payment of Gratuity Act, 1972 whichever re beneficial to the workmen will be applicable.

(b) The Supreme Court have in their Judgment dated 16-10-79 held that the payment of Gratuity Act, 1972 applies to an establishment in which any work relating to construction, development or maintenance of buildings, roads, bridges or canals or relating to operation or the supply of water or relating operation or to the generation, transmission and distribution of electricity or any other form of power is being carried on.

(c) Yes, Sir.

(d) Answer to Clause (a) indicates the position.

8-50 a. m.

(శ్రీ పూల సుబ్బయ్య: — ప్రాజెక్టులో ఎన్. ఎం. ఆర్ మరియు వర్క్ ఛార్జెడ్ ఎంప్లాయీస్ ఉంటారు. నాన్-పెన్షనబుల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో వారు చెప్పినయాక్టు వర్క్‌ఛార్జెడ్ ఎంప్లాయీస్‌కే వరి సుందిగాని ఎన్. ఎమ్. ఆర్. ఎంప్లాయీస్‌కు అప్లయి కావడంలేదు. సుప్రీంకోర్టు జడ్జిమెంటు ప్రకారం ఎన్. ఎం. ఆర్. వర్కర్సు. ప్రతి వర్కరు కూడా పాప్స్ అండ్ ఎస్టబ్లిష్‌మెంటు యాక్టు క్రింద వస్తారు. ప్రాజెక్టువర్కర్సు షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు యాక్టు క్రిందవస్తారని పంజాబుకు చెందిన ప్రాజెక్టుల వర్కర్సు సుప్రీంకోర్టుకు పోయినప్పుడు సుప్రీంకోర్టు జడ్జిమెంటులో చెప్పడం జరిగింది, అందువల్ల వీరికి దానిని ఎందుకు అప్లయి చేయరు ?

(శ్రీ ఎ.వీరప్ప:— జడ్జిమెంటును ఒప్పుకొనే చెప్పాము. దానిలో షాప్స్ అండ్ ఎస్టబ్లిష్‌మెంట్ ఆక్టు క్రిందికి రారు అని అన్నారు. అయినప్పటికీ నేను చెప్పాను, 16-9-72 నాడు వచ్చిన పేమెంట్ ఆఫ్ గ్రాట్యుటీ ఆక్టు క్రింద వారి డిఫినెషన్ ప్రకారంగా Establishment within the meanig of any law for the

time being in force అనేచానివల్ల పేమ్‌మెంట్ ఆవ్ వేజెస్ ఆక్టులోని డిఫినెషన్‌ను కూడా తీసుకొని షాప్స్‌ను డిఫైస్ చేసిన చానిలో ప్రాజెక్ట్సుకూడా ఇన్‌క్లూడ్ అయినాయి కాబట్టి అదేరకంగా ట్రీట్ చేస్తూ వర్క్‌చార్జెడ్ ఎంప్లాయీస్ విషయంలో సుప్రీంకోర్టు డిసిషన్ ప్రకారమే మేము పోవాలనుకొని చానిని అమలు చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:— వర్క్‌చార్జెడ్ కాదు. ఎన్. ఎం. ఆర్. వర్కర్సు విషయం ఏమిటి ?

Sri A. Veerappa:—The decision is concerned with N. M. Rs. it is clear that it is only for work-charged employees.

పూల సుబ్బయ్య: —షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్టు క్రింద ఎన్ ఎం ఆర్. వర్కర్సుకికూడా గ్రాట్యుటీ ఇవ్వాలని పంజాబువారి కేసులో సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది.

Mr. Speaker :—Your question is whether it is a fact that every project workman is entitled for the payment of gratuity. అనేది ప్రశ్న.

Sri Poola Subbaiah :—N.M.R. is also a workman.

Mr. Speaker :—It depends up on the definition

(శ్రీ) పూల సుబ్బయ్య :—డిఫినెషన్ అని కాదు. ఎన్. ఎం. ఆర్. కు కూడ ఎందుకు అప్లయి చేయరు? వర్క్‌చార్జడ్ ఎంప్లాయిస్ ఫ్యాక్టరీస్ ఆక్టు క్రింద వస్తున్నారు, వీళ్ళు ఫ్యాక్టరీస్ ఎస్టబ్లిష్‌మెంట్ ఆక్టు క్రింద వస్తారని సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌లో చెప్పడం జరిగింది,

Sri A. Veetappa :—If they also come under this purview we will examine, If they come under this category, in view of the Supreme Court's judgement, we will also implement,

(శ్రీ) పూల సుబ్బయ్య:-నిన్న గవర్నమెంట్ ప్లీడరుకూడా గవర్నమెంటుకూ, చీఫ్ ఇంజనీరుగారికి తెలియజేసింది ఏమిటంటే దీనిని ఎన్. ఎం. ఆర్. కు కూడ వర్తింపజేయవచ్చున వారి ఒపినియన్. చానిని పరిశీలన చేసి సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా ఎన్.ఎం.ఆర్.కు కూడా దీనిని వర్తింపజేయండి.

మిస్టర్ స్పీకర్:—(పూల సుబ్బయ్యగారితో) మీరు ప్రశ్న వేయకముందే పరిశీలిస్తామని వారు ఒప్పుకొన్నారు కదా.

మిస్టర్ స్పీకర్ :—తరువాత ప్రశ్న నెం. 260 పోస్ట్‌పోను చేస్తున్నాను.

(261 మరియు 262 నెంబరు ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన మంత్రులు లేనందున వారు వచ్చేలోపున తమ తమ శాఖలకు చెందిన ముఖ్య విషయములపై ప్రకటనలు చేయుటకు విద్యుచ్ఛక్తి మరియు విద్యాశాఖల మంత్రులు స్పీకరుగారి అనుమతిని కోరారు)

Statement by the Minister for Power

re: Enquiry into Nalgonda Debentures case.

Sri A. Veerappa :—The Opposition members are particula regarding enquiry in the Nalgonda case–i. e., the debentures case. I discussed with the Chief Minister and he agreed to have an enquiry.

Sri M. Venkaiah Naidu—What sort of an enquiry?

Sri A. Veerappa;—A. C. B enquiry.

Statement by the Minister for Education

re : establishment of Krishnadevaraya University at Anantapur

(శ్రీ) వి. వెంకటాస్వామిరెడ్డి :—అధ్యక్షా, చాలా కాలం నుంచి అనంతపురంలో శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనీ, పోస్ట్–గ్రాడ్యుయేట్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేసి ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ వచ్చింది. 19–3–1981 నాడు యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్‌వారు అనంతపురం పోస్టు - గ్రాడ్యుయేట్ సెంటర్‌ను యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేయడానికి అనుమతిస్తూ ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాసారు. వచ్చే ఎకడమిక్ ఇయర్ నుండి అనంతపురంలో కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రాబోతోందని చెప్పడానికి సంతోషపడుతున్నాను. తమరు అనుమతిస్తే ఈ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లు కూడా త్వరలో, ఈ సెషన్‌లోనే పెట్టాలనే ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను.

(చప్పట్లు)

(శ్రీ) పూల సుబ్బయ్య :—చాలా సంతోషం. రాయలసీమలో ఒక యూనివర్సిటీని పెట్టాలని, అది కూడా కృష్ణదేవరాయల పేరుతో ఉండాలని చాలా కాలంగా కోరడం జరిగింది. దానికి కేంద్రం ఆమోదించిందని మంత్రిగారు ప్రకటించడం ముదావహమైన విషయం అయితే దానికి కావలసిన హంగులన్ని సమకూర్చి అనతికాలంలోనే దానికి ప్రారంభోత్సవం చేస్తారని ఆశిస్తున్నాను.

(శ్రీ) వి. నారాయణస్వామి :—ఈ ప్రకటన చాలా సంతోషదాయకం. అయితే శ్రీకాకుళంలో పోస్టు–గ్రాడ్యుయేట్ సెంటర్ పెట్టినప్పటికి దానిని ఆంధ్ర యూనివర్సిటీ ఇంతవరకు రికగ్నైజ్ చేయనందున విద్యార్థులు పి. జి కోర్సులలో ఉత్తీర్ణులైనప్పటికీ ప్రయోజనం లేకుండా పోతోంది, కాబట్టి శ్రీకాకుళంలోని పి. జి. సెంటర్‌ను ఆంధ్ర యూనివర్సిటీ చేత రికగ్నైజ్ చేయించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :—కృష్ణదేవరాయల విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం పంతోషదాయకమైన విషయం. ఇది రాయలసీమ ప్రజలకు కూడా ఎంతో సంతోషం కలిగిస్తుంది. అందుకు నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని యు.జి.సి. వారిని, ముఖ్యంగా విద్యా శాఖా మంత్రిగారిని అభినందిస్తున్నాను. అయితే నాగార్జున యూనివర్సిటీ ఏర్పరచినప్పుడు అక్కడ జరిగినట్టు కాకుండా

ఈ యూనివర్సిటీకి కావలసిన హంగులన్నీ సమకూర్చాలి. ముఖ్యంగా ఈ యూనివర్సిటీ వెనుకబడిన ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి దానికి కావలసిన హంగులన్నీ సమకూర్చాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Mr. Speaker :—There appears to be some sort of a formula wherein unless the University has put in about Rs. 2 crores or so, U.G.C. grants won't be given.

(శ్రీ) బి. వెంకట్రామ్ :—కావలసిన హంగులన్నీ ఏర్పాటు చేశాము, 9-00 a. m అని వారు శాటిస్‌ఫై అయ్యారు. బిల్డింగ్ కాంప్లెక్స్ కూడ వున్నది. ఏమైనా కావాలంటే అవన్నీ ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను. ఫార్మాలిటి ప్రకారం యూనివర్సిటీ యాక్టు పాస్ చేయవలసి వున్నది. ఏప్రిల్ 27వ తేదీ పెట్టే సెషన్‌లో పెడతాము.

(శ్రీ) ఎమ్. ఓంకార్ :—మొత్తం మీద రెండు శుభవార్తలు అందించారు తెలుగు ప్రజలకు ఉగాది ముందు. కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం-యూనిటరి యూనివర్సిటీఎఫిలియేటెడ్ కాలేజెస్ లేకుండా కొత్తతరహాలో కేంద్రప్రభుత్వం స్థాపిస్తున్నది. ఇల్లు అలుకగానే పండుగ కాకుండా దానికి కావలసిన హంగులు సమకూర్చుకొని వీలైనంత త్వరలో చాల ఆదర్శప్రాయంగా నడపాలి. అందులో సఫలీకృతులు కావాలని ఆశిస్తున్నాను.

(శ్రీ) కె. వెంకటరామయ్య :—కృష్ణదేవరాయ యూనివర్సిటీ రావడం చాల సంతోషకరమైన విషయం. అందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎఫిలియేటెడ్ కాలేజెస్ లేకుండా యూనిటరి యూనివర్సిటీ. పెద్ద యూనివర్సిటీ. బ్రహ్మాండమైన బిల్డింగ్స్ కావలసినవి కన్‌స్ట్రక్ట్ చేశాము. నాలుగైదు ఏళ్ళ క్రిందట రావలసినటువంటిది. ఎఫిలియేటెడ్ కాలేజెస్ పెడితే అన్ని హంగులతో ఉంటుంది. అది ఏమైనా చేయవలెనని కోరుతున్నాను.

(శ్రీ) బి. వెంకట్రామ్ :—గౌరవసభ్యులకు యూనిటరి యూనివర్సిటీ యొక్క నేచర్ పూర్తిగా విశదం అయి ఉండదేమో. యూనిటరీ యూనివర్సిటీ అనేది ఒక ప్రత్యేకమైన పద్ధతి. యూనిటరీ యూనివర్సిటీలు మన దేశంలో చాల తక్కువ ఉన్నాయి. ప్రత్యేకంగా అనంతపురంలో యూనిటరీ యూనివర్సిటీ ఉండడం మంచిదేమోనని అభిప్రాయంతో యు.జి.సి., ప్రభుత్వం భావించింది. ఎఫిలియేషన్‌కు ప్రక్కనే వెంకటేశ్వర యూనివర్సిటీ యున్నది. యూనిటరీ యూనివర్సిటీ అన్ని రకాలుగా ప్రత్యేకమైన పద్ధతిలో నడిపించుకోవచ్చు. దానికి ఉండే గ్లామర్ వేరు. గౌరవ సభ్యుల సూచన ఉన్నప్పటికి యిది మంచిదని యు. జి. సి., అందరము ఆలోచించాము. వారి అభిప్రాయాన్ని మార్చుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ) ఇ. అయ్యవు రెడ్డి :—చాల కాలం నుంచి ఈ యూనివర్సిటీ కోసం ప్రయత్నం చేయడం జరుగుతూ వచ్చినది. మనకు రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డ్ వున్నది. కనీసం 10 సంవత్సరాల నుంచి తీర్మానాలు పాస్ చేస్తూ

వచ్చినాము. ఆ తీర్మానాలు ఈ రోజు సఫలీకృతం అయినందుకు మా విద్యా మంత్రి వెంకటస్వామిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

(శ్రీ) కె. వెంకటరామయ్య :—యూనిటరి యూనివర్సిటికి. రెసిడెన్షియల్ యూనివర్సిటికి డిస్టింక్షన్ తెలుసు.....

Mr. Speaker;—We are in a happy mood because of the announcement of the Education Minister. From the happy mood let us pass on to the very, very unhappy mood, viz., the Ministers absenting themselves and not coming in time to answer questions.

Sri B. Bhaskara Rao:—I am sorry. My questions are the last two questions on the list. I thought it would take time. But the questions have been rapidly covered.

Mr. Speaker:—By 8-30 a. m. you must be here; don't give scope for such things.

(Question No. 261 was taken up.)

ORAL ANSWERS TO QUESTIONS—(Contd.)

Separate Directorate for Development of Orchards

261—

*7781 Q.—Sri G. Mallikarjuna Rao:—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether the Government have decided to open a separate Directorate for the Development of orchards in the state;

(b) If so, when it will be opened;

(c) the varieties that will be covered by it; and

(d) the amount that will be spent under it ?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. భాస్కరరావు):— ఉద్యానవన వికాసంతోపాటు, పండ్ల తోటల అభివృద్ధికిగాను ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(శ్రీ) జి. మల్లికార్జునరావు:— దీనిని గురించి యిదివరకు ఉన్న మంత్రి గారు తప్పకుండా ఈ సంవత్సరమే ప్రారంభిస్తామని చెప్పారు. తోటల అభివృద్ధికి గాను వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ తీసుకొని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

(శ్రీ) ఎన్. భాస్కరరావు:— దీనిని ఈ సంవత్సరమే ప్రారంభించాలని ప్రభుత్వ ఉద్దేశ్యం అయివున్నది. ఫైనాన్స్ డిపార్టుమెంట్‌లో వున్నది. ఆ ఫైల్ రావడంతోనే 7వ తారీఖు లోపల డైరక్టరేట్ వేరే పెట్టాలనే ఉద్దేశ్యం వున్నది. దీనికి రు. 1,48,000 కేటాయించడం జరిగింది.

(శ్రీ డి. వెంకటరెడ్డి:— తాడిపత్రి తాలూకాలో లక్షల ఎకరాలు పండ్ల తోటలు వేస్తూ వచ్చాము. ఈ పండ్ల తోటల గురించి అదనపు పోస్ట్—డెమాన్ స్ట్రేటర్‌ను వేస్తామన్నారు మంత్రిగారు. ఏమి జరిగిందో తెలియదు. పండ్ల తోటల గురించి అదనంగా డెమాన్‌స్ట్రేటర్‌ను వేయాలని కోరుతున్నాను.

(శ్రీ ఎన్. భాస్కరరావు: — పండ్ల తోట డెమాన్‌స్ట్రేటర్ గురించి చెప్పారు. యాక్షన్ తీసుకోమని డైరెక్టర్‌గారికి డైరక్టు చేయడం జరిగింది దానికి సత్వరమే చర్య తీసుకోవడం జరిగింది

Providing of Jobs to the Student Passed In Horticulture

262—

*8061 Q—Smt. M.Swarajyam, Smt.G.Dhanasuryavati and Sri M.Omkar:—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether the Government received a memorandum dated 8-12-1980 from the students, who passed in horticultue (Degree course) at the Besant Theosophical College, Madanapalli in Chittoor district to the effect that they should be provided some jobs in the Agricultural Department (Horticulture or Sericulture or any) on par with the graduates who passed B.Sc., Agriculture; and

(b) if so, what action has been taken?

(శ్రీ ఎన్.భాస్కర్ రావు:— (ఏ) అవునండి.

(బి) వృక్ష రసాయన శాస్త్రాలతో ఉద్యానశాస్త్రం చదివినవారు కేవలం సైన్సు పట్టభద్రులు మాత్రమే. కనుక వారిని వృత్తిపరమైన కోర్సు అయినటువంటి బి.ఎస్‌సి.,(వ్యవసాయం) పట్టభద్రులతో సమానంగా పరిగణించ వీలులేదు. అందుచేత వారి అభ్యర్థనను ఆమోదించడం సాధ్యపడదు.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—వీరు 1976-77 లో కెమిస్ట్రీ బాటనీతో డిగ్రీ లెవెల్‌లో ఈ కోర్సును పూర్తి చేశారు. జాబ్ ఓరియంటెడ్‌గా ప్రవేశ పెట్టారు. డిగ్రీ లెవెల్ వరకు వచ్చారు గనుక బి. ఎస్‌సి. అగ్రికల్చర్‌తో సమానంగా చూడడంతో పాటు యితర సబ్జక్ట్స్ ఏమి ఉన్నప్పటికి క్వాలిఫికేషన్స్ ఒకటే వున్నది కనుక వీరికి ఉద్యోగం కల్పించడానికి పరిశీలిస్తున్నారా ? హార్టికల్చర్‌లో, అసిస్టెంట్ హార్టికల్చర్ పోస్ట్ యిటువంటి వాటిలో అవకాశం ఉంటుంది. ఆ రకంగా ఆలోచిస్తారా ?

(శ్రీ ఎన్. భాస్కరరావు :—థియాసఫికల్ సొసైటీ వారు థియాసఫికల్ కాలేజీ పెట్టారు. వారి దగ్గర నుంచి రిప్రజంటేషన్ వచ్చినది. దానిని ఎగ్జామిన్ చేయించాము. అగ్రికల్చర్ యూనివర్సిటివారు, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ యిద్దరు ఎగ్జామిన్ చేసి బి.ఎస్‌సి. కోర్స్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో వున్నది. బి.ఎస్‌సి. బాటని, జెరికల్చర్‌తో చదివినంత మాత్రాన వారిని వీరితో ఈక్వేట్

చేసి యిక్కడ జాబ్స్ యివ్వడం సాధ్యం కాదు, ప్రొఫెషనల్ కోర్సెస్‌తో ఈక్వేట్ చేయడం మంచిది కాదనే అభిప్రాయం వెలిబుచ్చారు.

శ్రీ ఎమ్ ఓంకార్ :—బిసెంట్ థియసాఫికల్ కాలేజీ వారికి పర్మిషన్ యిచ్చారు. అప్పుడు ఏ అవగాహనతో యిచ్చారు? వడ్లలో ప్రాక్టిక్ అని ప్రచారం చేశారు. మార్కెట్‌కు వచ్చేటప్పటికి దర లేకుండా పోయింది అదే విధంగా జాబ్ ఓరియెంటెడ్ పేరుతో కొత్త కోర్స్ యింట్రడ్యూస్ చేశారు. చదువుకొని పాస్ అయి వచ్చేటప్పటికి వీలు లేదు. బి ఎస్‌సి. అగ్రికల్చర్‌తో సమానంగా చూడకుండా ఉన్నారు. వీరికి ఏ రకమైన ఉద్యోగాలు యివ్వబోతున్నారు? పర్మిషన్ యిచ్చినప్పుడు ఏ ఉద్దేశ్యంతో యిచ్చారు?

శ్రీ ఎన్. భాస్కరరావు :—స్పెషల్ అసిస్టెంట్స్ పోస్ట్స్ హార్టికల్చర్ డిపార్టుమెంట్‌లో వస్తున్నాయి. దానిలో చూడమని ప్రొవైడ్ చేస్తాము. ప్రొఫెషనల్ కోర్స్‌తో ఈక్వేట్ చేసి వారి స్థానంలో వీరిని చూడాలనేది సాధ్యం కాదు. కన్‌సిడర్డ్ ఒపీనియన్ యిచ్చారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—జాబ్ ఆఫర్ట్యూనిటీస్ లేకుండా ప్రత్యేకమైన కోర్సులు ప్రవేశపెట్టడం మంచిది కాదు. వీరికి అవగాహన లేదు. సిరికల్చర్, హార్టికల్చర్ దీనిమీద స్పెషలైజ్ చేసి ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రామ్ తీసుకొన్నది కాబట్టి వీటిలో ఈ బి.ఎస్‌సి. గ్రాడ్యుయేట్స్‌కు ప్రిఫరెన్స్ యిచ్చే ఆలోచనచేస్తుందా?

శ్రీ ఎన్. భాస్కరరావు :—ఆలోచన చేస్తాము.

9-10 a. m.

శ్రీ కె. సత్యనారాయణ :— అగ్రికల్చర్ బి. ఎస్‌సి. గ్రాడ్యుయేట్సుకు యిస్తున్న పోస్టు అన్నీ వీరికి ఇవ్వమని కాదు; హార్టికల్చర్, సెరికల్చర్ ప్రత్యేకంగా మన రాష్ట్రంలో అభివృద్ధిచేస్తున్నాం కాబట్టి, ఆ శాఖలో వారికి అవకాశం కల్పించి, అగ్రికల్చర్ బి. ఎస్‌సి. వారికి యిచ్చే స్కేల్సు వీరికి యివ్వాలని కోరడం జరుగుతున్నది. ప్రభుత్వం యీ విషయం అలోచించి చర్య తీసుకుంటుందా?

శ్రీ ఎన్. భాస్కరరావు :—యూనివర్శిటీ అటానమస్ బాడీ అనేవిషయం సభ్యులకు తెలుసు. యూనివర్శిటీ వారిని, డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్‌ను సంప్రదిస్తే, వారు ఇవి ప్రొఫెషనల్ కోర్సెస్ వారికి వున్న స్థాయి వీరికి వుండడం సంభవం కాదన్నారు. ఏమైనప్పటికి, సభ్యులు చెప్పిన విషయాలను మనసులో వుంచుకుని, హార్టికల్చర్‌లో సబ్-అసిస్టెంట్సు వచ్చినప్పుడు యీ విషయం అలోచించమని డిపార్టుమెంటు వారికి తెలియజేస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య :— సెరికల్చర్ విషయంలో యిక్కడ నిపుణులు లేక కర్ణాటక నుండి తర్వీదు అయి వస్తున్నారు. ఇది చాలా శ్రమతో, ధన వ్యయముతో కూడిన విషయం. ఇక్కడ సెరికల్చర్ డైరెక్టొరేట్ తెరుస్తున్నాం కాబట్టి, యిక్కడనే ట్రెయినింగ్ యివ్వడానికి ప్రభుత్వం సంకల్పిస్తుందా?

(శ్రీ ఎన్. భాస్కరరావు :— అది మంచి సలహా యేగాని, ఆ డిపార్టుమెంటు నాది కాదు. తప్పకుండా యీ విషయం ఆ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

Mr. Speaker:–There are three short-notice questions-the first question pertains to Sri Hayagrivachary, Minister for Technical Education and the second to the Minister for Medical and Health. Both of them seem to have a lot of rough day yesterday defending their demands. We will pass on to the third one not postponing the earlier two questions.

Short Notice Questions and Answers.

Special Measures for Welfare of Blind-Educated

S.N.Q.No. 8035-X : Sarvasri P. Sundarayya, M. Omkar, K. Satyanarayana:–Will the Minister for Social Welfare be pleased to state:

a) the special measures taken by the Government for the welfare of blind-educated and un-educated on the occasion of International Blind Year and Handicapped Year; and

b) the special schemes adopted for the handicapped on the occasion of the International Handicapped Year ?

(శ్రీ కె రంగారావు:— ఎ) ఈ క్రింది ప్రత్యేక చర్యలు తీసుకోబడ్డాయి:

1. ప్రభుత్వ ఉద్యోగులైన అంధులకు, వికలాంగులకు వారి మూలవేతనం లో 10 శాతం చొప్పున, నెలకు రూ. 50 ల గరిష్ట పరిమితికి లోబడి వాహన భత్యం మంజూరు,

2. బేయిలీ కాగితం, ఆర్థికావలంబ పథకాలకు గాను ద్రవ్యసహాయం మంజూరు.

3. సర్వీసులో 3 శాతం రిజర్వేషనును మరో 10 ఏళ్ళపాటు పొడిగింపు;

బి) వికలాంగుల సంక్షేమంకోసం ఒక ఆర్థిక సహాయ సంస్థ స్థాపనకు ఉత్తర్వులు జారీచేయబడ్డాయి. ఈ సంస్థ వికలాంగుల ఆర్థికావలంబ పథకాలను, వారి విద్యావసరాలకు వైద్యావసరాలకు తోడ్పడగల ఇతర పథకాలను రూపొందించగలదు.

(శ్రీ ఎం. ఓంకార్ :—ఈ మధ్య లూయీస్ అనే అంధులకు సంబంధించిన ఒక సంస్థవారు ప్రభుత్వానికి ఒక మెమొరాండం యిచ్చారు. అందులో వారు 26 కోరికలు వెలిబుచ్చారు. ఆ 26లో ఒకటి – హైదరాబాదులో గవర్నమెంటు నడుపుతున్న సెకెండరీ గ్రేడ్ ట్రెయినింగ్ స్కూలు ఏదయితే వున్నదో దానిని క్లోజ్ చేశారు – దానిని పునరుద్ధరించమని వారు కోరారు. రెండవది – వారికి యిప్పుడు నడుస్తున్న చోట ఎకామొడేషన్ గురించి Most of the blind persons are disappointed, for they could not get seats due to the restriction of he accommodation. So, we request to increase the number of seats

from 200 to 250. Similarly in Vijayawada also the seats may be increased from 50 to 100. At Tirupathi centre, admissions are given only for 50 blind persons, so it may be increased to 100. ఆట్లాగే, ఆర్.టి.సి.లో కొన్ని రకాల పనులు, వీరునిర్వహించగలిగినవి వున్నాయి. రైల్వేలో వారు నిర్వహిస్తున్నారు. ఆ రకమైనవి ఇక్కడ కూడా కలుగజేయమని వారు కోరారు. లైట్ ఇంజనీరింగు ట్రెయినింగ్ సెంటరు, టెలిఫోన్ ఆపరేటింగ్ ట్రెయినింగ్ సెంటర్ అంధుల కొరకు పెట్టమని కూడా వారు కోరారు. అదేవిధంగా, ప్రైవేటు మేనేజిమెంట్సు క్రింద అంధుల గురించి వున్న సంస్థలు,హాస్టల్స్ వీటిని వారు గవర్నమెంటు నుంచి ఫండ్సు తీసుకొని బిజినెస్‌గా నడుపుతున్నారు. వాటిని గవర్నమెంటే తీసుకుని నడిపితే బాగుంటుంది అని కూడా వారు కోరారు. అదేవిధంగా, జి.ఒ.ఎమ్ఎస్. నెం. 898 ప్రకారం మీరిస్తున్న గ్రాంటు సరిపోదని, కనీసం దానిని 500 రు. అకైనా పెంచమని వారు కోరుతున్నారు. ఈ మెమొరాండం, యీ లిస్టు అంతా కూడా మంత్రిగారికి మీ ద్వారా పంపిస్తున్నాను. వీటి విషయంలో ప్రత్యేకమైన ఆలోచన చేస్తారా ?

(శ్రీ) కె. రంగారావు :— పెద్దలు ఓంకార్‌గారు చదివిన మెమొరాండం మాకు కూడా వారుసమర్పించడం జరిగింది. దానిపైమేము పరిశీలన చేస్తున్నాం. ఎక్కువ సీట్లు పెంచడమేగాక, ప్రతి జిల్లాలోను ఇప్పుడు రాష్ట్రంలో కొద్ది సెంటర్సుమాత్రమే వున్నాయి, 4,5 మాత్రమే వున్నాయి-ప్రతి జిల్లాకేంద్రంలోను వికలాంగుల హోం ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించడం జరిగింది అదే విధంగా వికలాంగుల అభిలాషకు అనుగుణంగా, ఎలిజిబిలిటీనిబట్టి, వారికి వృత్తులలో శిక్షణ ఇవ్వాలనే కార్యక్రమం కూడా ప్రభుత్వం రూపొందిస్తున్నది. ప్రైవేటు సంస్థల వారునిర్వహిస్తున్నారు అన్నారు. ఐతే,ప్రభుత్వం చాలా తక్కువ సెంటర్సు ఓపెన్ చేసి, నిర్వహిస్తున్నప్పుడు వలంటరీ ఆర్గనైజేషన్స్ నిర్వహించే సంస్థలను— కేవలం వారే నిర్వహించాలనే ఉద్దేశం కాదుగాని-వారిని కూడా కొంతవరకుమనం ప్రోత్సహించినట్లయితే—ప్రభుత్వానికి అవకాశం కలిగినప్పుడు వాటిని జాతీయం చేసే ఆలోచన కూడా వున్నది—అందుచేత ప్రస్తుతం వెంటనే యీ ప్రైవేటు సంస్థలను స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశం లేదుగాని, రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో, వచ్చే సంవత్సరం నుంచి యీ వికలాంగుల హోమ్స్ ఏర్పాటు చెయ్యాలనుకుంటున్నాం. వారు చదివిన మెమొరాండం మావద్ద కూడా వున్నది. దానిలోని విషయాలు పరిశీలన చేసి, తప్పకుండా సాధ్యమైనంతవరకు, అవకాశం వున్నంతవరకు చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

(శ్రీ) ఎం. ఈరన్న:—ఈ నెల 12 వ తారీకున జిల్లా కలెక్టరు, ఆర్.డి.ఒ., తహసిల్దారు మా తాలూకాలో సర్‌పంచ్ మీటింగులో—వికలాంగులకు నాలుగు నెలలకు మాత్రమే డబ్బు యిస్తాము, తరువాత లేదు—అన్నారు. నాలుగు నెలలలో వారి అవయవాలన్ని బాగుకావు. అందుచేత, వారికి శాశ్వతంగా యివ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ) కె. రంగారావు :— నాలుగు నెలలు అని వారు తెబుతున్నది దేని గురించో నాకు అర్థం కావడం లేదు. వికలాంగులను ఆర్థిక సహాయం, ఓల్డ్ పెన్షన్, వారికి తగిన అవకాశాలు ఇవ్వాలని, వాటికి సంబంధించి చేకప్ చేయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది. కలెక్టరుగారు, తహసిల్దారు సమితి సర్ పంచుల సమావేశంలో ఏమి చెప్పారో ఆ విషయం నేను తెలుసుకుంటాను.

(శ్రీ) కె. వెంకట్రామయ్య :— ఇది అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరం. అందులకు యివన్నీ ఏర్పాటు చేశామని మంత్రిగారు అంటున్నారు. నెరు కలెక్టరుగారిని స్వయంగా అడిగాను—దానికి వారు అసంపూర్ణం జిల్లాలో ఒక్క పైసా కూడా ఎలాట్ చేయలేదు, మమల్ని ఏమి చెయ్యమంటారు? అంటున్నారు. ఈ డబ్బు మీరు ఏ జిల్లాకు ఎలాట్ చేశారు? అసంపూర్ణం జిల్లాకు ఏమైనా చేస్తున్నారా, లేదా?

(శ్రీ) కె. రంగారావు :— ఈ ఒకటో తేదీ నుంచి తప్పకుండా వారికి కావలసిన పథకాలు అమలుజరిపే కార్యక్రమం ప్రారంభం అవుతుంది. దీనికి సంబంధించి ఒక ఫైనాన్స్ కార్పొరేషన్ కూడా ఏర్పాటు చెయ్యడానికి, అది ఒకటవ తేదీ నుంచి ప్రారంభించటానికి నిర్ణయించడం జరిగింది. దానికిగాను బైలాస్, రూల్సు రెగ్యులేషన్స్ తయారు చేస్తున్నాం. ప్రస్తుతం 20 లక్షలు రూపాయలు మాత్రం కేటాయించడం జరిగింది. ఇతర ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ నుంచి కూడా కొంత డబ్బు తీసుకొని వారికి చురుకుగా, ఎక్కువ పథకాలు ఏర్పాటు చెయ్యాలనుకుంటున్నాం. డబ్బు లేదని కాదు. ఏప్రిల్ నుంచి ఆయా జిల్లాకు, ఆయా పథకాలకు సంబంధించి వున్న డబ్బు మేము పంపిస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వర రావు :— వికలాంగులకు నిర్దేశించబడిన ఈ సంవత్సరములో సాధ్యమైనంత వరకు అవకాశం ఉన్నంత వరకు సహాయం చేస్తాం అన్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకతను దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత ఎక్కువగా వికలాంగులకు ఉద్యోగ వసతి కల్పించడానికి కనీసం ఒక కోటి రూపాయలైనా కేటాయిస్తారా? 9-20 a.m.

(శ్రీ) కె. రంగారావు :— 1981-82లో కనీసం ఒక కోటి రూపాయలైనా ఖర్చుచేయాలని అనుకోవడం జరిగింది. ప్రాథమికంగా 20 లక్షలు కేటాయించడం ఫైనాన్స్ కార్పొరేషను ఏర్పాటు చేయాలని నిర్ణయం చేయడం జరిగింది.

(శ్రీ) కె. గోవిందరావు :— వికలాంగులకు 3 శాతం ఉద్యోగాల్లో రిజర్వేషను ఇచ్చారు కాని ఎక్కడా కూడా సరిగా అమలుజరగడం లేదు. ఈ సంవత్సరం నుంచి గట్టిగా అమలుచేసే ప్రయత్నం చేస్తారా?

(శ్రీ) కె. రంగారావు :— గతంలో ఈ విషయంగా ఉన్నట్టుగా ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ ఈ విషయమై కొంతమంది వికలాంగులు తీసుకోవడం జరిగింది. నేను విద్యా మంత్రిగారు కలసి వారి ప్రతినిధులతో సంప్రదింపులు జరపడం జరిగింది. వీరిలో చాలామంది ఇంకా ఉద్యోగాలు ఉంటే

వాటిని పెద్దబాటు చేసి భవిష్యత్తులో వారికి ఇవ్వవలసిన శాఖాంతరం ప్రభుత్వ సంస్థలలోనే కాక ప్రైవేటు రంగాన్ని కూడా చేయడానికి ప్రయత్నం చేస్తే ప్రభుత్వ సంస్థలలో కూడా అవకాశం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

(శ్రీ జయరాములు:— వికలాంగులకు కేటాయించిన డబ్బు పూర్తిగా సరిపోదు. దానిని పెంచే ప్రయత్నం చేస్తారా?

(శ్రీ కె. రంగారావు :—గమనించాము. ఈ సంవత్సరం 2 కోట్ల రూపాయలు ఖర్చుచేయాలని అనుకుంటున్నాం. ప్రారంభికంగా 20 లక్షలు కేటాయించాం.

(శ్రీ పి. సుబ్బయ్య :—వారికి కేటాయించిన శాఖాంతరాన్ని ఏ శాఖాంతరానికి పెంచడానికి ప్రయత్నం చేస్తారా? వారికి పెన్షన్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం తీర్మానం చేశారా?

(శ్రీ కె. రంగారావు :—జనాభా ప్రతిపదిక మీద ఒట్టి శాఖాంతరం నిర్ణయించడం జరిగింది. ఎక్కువ శాఖాంతరానికి అర్హత వస్తే తప్పకుండా ఆలోచిస్తాం. వయస్సుతో నిమిత్తం లేకుండా వికలాంగులకు మన రాష్ట్రంలో ఎనభై సంవత్సరాలు నిండిన వారికి రూ. 80/- పెన్షను ఏప్రిల్ 1 నుంచి ఇస్తున్నాం. ఆర్థిక దారిద్ర్యం ఉంటే వారే దైవాధీనం చేసుకుంటే వారి కుటుంబానికి కార్పొరేషను ద్వారా సహాయం చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

(శ్రీ జె. వెంకటేశ్వర రావు:—తాలూకా ఆఫీసులలో ఉన్న అనేకమైన వృద్ధాప్యం పెన్షను అప్లికేషన్లు అట్లాగే పడి ఉన్నాయని మూడు సంవత్సరాల క్రితం మంత్రి గారికి తెలియజేశాను. ఇచ్చేవి కూడా ఏ నెలకు ఆ నెల కాకుండా 8 నెలలకు ఒక సారి ఇచ్చినట్లు ఇస్తున్నారు. తహసిల్దారుల వద్ద చాలా పెండింగుగా ఉన్నాయి. వారు మా వద్ద డబ్బు లేదంటున్నారు. ఈ విషయమై తొందరగా జరిగే ప్రయత్నం చేస్తారా?

(శ్రీ కె. రంగారావు: — ఇప్పుడు క్రొత్తగా కూడా కొంతమందికి ఇవ్వడానికి, నిర్ణయం తీసుకోవడం జరిగింది. 150 లక్షలు కేటాయించడం కూడా జరిగింది. ఇదివరలో డబ్బులేక ఇవ్వకపోయినప్పటికి ఇప్పుడు డబ్బు కేటాయించడం జరిగింది కనుక క్రొత్త వారికి కూడా ఇస్తారు. ఏప్రిలు 1 నుంచి వికలాంగులకు పెన్షన్లు ఇవ్వడానికి తగిన కార్యక్రమం కొనసాగుతుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎం. టంకార్ :—సాంఘిక సంక్షేమం డిమాండుపై మాట్లాడుతూ నేను ఒక సూచన చేశాను. వికలాంగులకు మామూలు పద్ధతిలో జిల్లా హెడ్ క్వార్టర్సుకు వచ్చి దరఖాస్తులు పెట్టాలంటే ఇబ్బందిగా ఉంటున్నది కనుక గ్రామ గ్రామాన వికలాంగుల లెక్కలు తీసుకుని ప్రభుత్వం ఇచ్చే సహాయం వారికి నేరుగా అందే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ కె. రంగారావు :—అది కూడా ప్రభుత్వ దృష్టిలో ఉంది.

శ్రీమతి జి. ధనసూర్యావతి:— పదవ క్లాసు పాస్ అయిన అంటున్నడియేటు చదివిన వికలాంగులకు ఇంటర్ వ్యూలతో నిమిత్తం లేకుండా ఉద్యోగాలు ఇస్తారా

శ్రీ కె. రంగారావు :—వారికి కొంత శాతం రిజర్వు చేశారు. ఆ పోస్టులు వారికి వస్తాయి. ఏ ఉద్యోగాలు ఇవ్వాలన్నా ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలద్వారా రప్పించి సెలెక్టు చేయవలసి ఉంటుంది. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీలతో నిమిత్తం లేకుండా చేయడానికి లేదు.

శ్రీ బి. నిరంజనరావు :— కుష్టు వ్యాధి పీడితులు వికలాంగులలో వస్తారా?

మిస్టర్ స్పీకర్ :— చేతులు పోతే వస్తారు.

శ్రీ కె. రంగారావు :—తప్పకుండా మనవి చేస్తారు. వారు వికలాంగులైతే వస్తారు.

శ్రీ ఓంకారములు :— ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్ మంత్రిగారు తమరు మనవిచేశారని అన్నారు. సెలవిచ్చారని అనాలి.

శ్రీ కె. రంగారావు :—సెలవిచ్చాగనే నా ఉద్దేశం.

శ్రీ కె. ధనరాజ్ :— వికలాంగులకు ఓల్డ్ ఏజ్ పెన్షన్ ఇస్తామన్నారు. దానికి ఏజ్ మినిమమ్ వుంటుందా? 9-30 a.m.

మిస్టర్ స్పీకర్ :—లేదని చెప్పారు. As Mr. Venkaiah Naidu has said we were handicapped because of the obsence of the Ministers. So, we have been dwelling upon the handicapped problem. Now that the Ministers are there, will you (Ministers) please rise in your seats apologise to the House for having come late.

Sri A. Madan Mohan:—I regret. I never meant that the question would come so soon. In the normal business it would have come at at about 9-30 A. M.

Mr. Speaker :—By 8-30 A. M. you should be here.

Sri A. Madan Mohan:—Keeping in view, I express that it never meant indifference to the House.

శ్రీ టి. హయగ్రీవాచారి :—అధ్యక్షా, సభ్యునిగా వున్నా, మంత్రిగా వున్నా నేను ఎప్పుడూ అసెంబ్లీకి అలస్యముగా రాలేదు. ఎప్పుడూ అడ్వాన్స్ గానే వచ్చేవాణ్ణి. చాలామంది రావడంవల్ల, ముందు క్వశ్చన్స్ కావాలి అనే ఉద్దేశ్యముతో రావడం అలస్యమైనది. ఇక ముందు ఇట్లా ఎప్పుడూ జరగదని మనవి చేస్తున్నాను. అలస్యముగా వచ్చినందుకు క్షమించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—To-day the members wanted to test you.

Non-releasing the memo. of marks to the candidates passed Typewriting and Stenography held June July, 1980

262-A -

S N Q No 1386 G : Sarvasri M. Omkar, K. Satyanarayana, A. Lakshminarayana —Will the Minister of Technical Education be pleased to state.

a) whether it is a fact that the memo. of marks for 75,000 candidates who passed their examinations in typewriting and stenography held in June July, 1980 have not been released so far;

b) is it a fact that about Rs 1,50,000/- was also collected from the said candidates towards the memo. of marks that have not been released so far;

c) if so, the reason therefore ?

(శ్రీ టి. వాయగ్రీవాచారి :—

ఎ) 1980, జూన్ జూలై నెలలలో జరిగిన టైపు రైటింగు, షార్టు హ్యాండు పరీక్షలకు సంబంధించిన 60,000 మార్కుల జాబితాలు ఇంతవరకు అభ్యర్థులకు విడుదల చేయబడ్డాయి. మిగతా 15,000 ఈ నెలాఖరుకు అభ్యర్థులకు పంపబడతాయి.

బి) ఆ పరీక్షలలో ఫ్యాసు అవడం, తప్పిపోవడంతో నిమిత్తం లేకుండా మార్కుల జాబితా జారీచేసే నిమిత్తం టైపు రైటింగుషార్టు హ్యాండు పరీక్షలకు హాజరైన ప్రతి విద్యార్థి నుండి రూ. 2/-చొప్పున కొంత వసూలు చేసిన విషయం నిజమే.

సి) 1980, డిసెంబరు, 1981 జనవరిలో జరిగిన టైపు రైటింగు షార్టుహ్యాండు పరీక్షలు నిర్వహించడంకోసము, ప్రస్తుతం చేపట్టబడుతున్న స్కాట్ వాల్యుయేషను కోసము పరీక్షల విభాగంలోని సంబంధించిన సిబ్బందిని తీసుకోవడం జరిగింది. అందువల్ల, అభ్యర్థులందరికి మార్కుల జాబితాలు విడుదల చేయడం వీలు కాలేదు. మొట్ట మొదటిసారిగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కాట్ వాల్యుయేషను విధానం దృష్ట్యా ఇకముందు ఆలస్యం జరగదు. మార్కుల జాబితాలు జారీచేయడంతో పాటు మొత్తం పని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయబడుతుంది.

(శ్రీ ఎన్. ఓంకార్ :[illegible] అభ్యర్థులకు మార్కుల జాబితాలు ఇవ్వడంలో ఆలస్యం జరగడం వల్ల ఈ మధ్యకాలములో ఆటోకో స్కూళ్ళకు పోవడానికి

లేక పోయింది. 60 శాతం మంది టీచర్లు [illegible] 15 మంది కొత్త కాలములో జారీ చేస్తామని అన్నారు. మాస్టర్ లిస్టులను డబ్బు ఎందుకు వసూలుచేశారని అడిగారు. ఏ పద్ధతిలో ఇవ్వాలి అనేది అవసరము లేకుండా చూడాలని నా మనవి.

(శ్రీ టి. వాసుదేవాచారి :— విజయవాడ 1" కు డబ్బులు ఒయిట్ అడినాయి. అప్పటినుంచి ఇప్పటివరకు సర్టిఫై చేస్తున్న వారిలో ఒక్కరిని మార్చలేదు. కంప్యూటరైజేషన్ లేదు. 12 మంది గుమస్తాలలో 7 మంది అబ్సెంట్. అది ఆఫీసు విషయమునుకోండి ఇకముందు కంప్యూటరైజేషన్ చేయడానికి పరిశీలన చేస్తున్నారు ఈసారి స్పాట్ అలాట్‌మెంట్ సెట్టరుకనుక ఆలస్యమైనది. ఇకముందు ఆలస్యము జరగదని భావిస్తున్నాను.

Blindness of a boy due to negligence of Doctor at Nalgonda

262—B

S. N. Q. No 8038—O—Sri Sultan Salahuddin Owaisi:—Will the Minister of Medical and Health be pleased to state:—

(a) Whether it is a fact that an application dated:6-3-1981 has been received from Sri Sultan SalahuddinOwis, MLA, regarding the blindness of a boy due to the negligence of treating doctors at Nalgonda;

(b) If so, action taken on the application;

(c) Whether any enquiry has been conducted into the wrong operation of Gore Jani's left eye by Dr. Lakshman Dass of Nalgonda District and as a result of which he lost his eye sight

(d) The remedy suggested to the victim; and

(e) The action taken against the doctor whose negligence caused blindness to a poor boy?

Sir A. Madan Mohan:—(a) Yes Sir.

(b) A report has been called for from Director of Health and Family Welfare.

c) Preliminary report indicates the Gore Jani's was admitted in hospital on 21-7-78 for treatment of complicated traumatic cataract in his left eye. Needling operation was performed by Dr. Laxman Dass on 22-7-78. Due to infective complications on 3rd day tetracycline capsules were stopped and broad spectrim gentamycine injection were started with Suganil for five days. The patient was discharged on 5-8-78. He was however readmitted on 14-8-78 for pain in the same left eye. Evisceration operation was conducted on 14-8-78 and the patient got discharged at request on 17-8-78.

(d) & (e) The Directo· of Health and Family Welfare has been instructed to enquire into all details and send his report· on receipt of the same it will be considered.

شری سلطان صلاح الدین اویسی :—ایوان میں جس طرح کہا جارہا ہے وہ غلط ہے ۔ اس لڑکے کا آپریشن کیا گیا اس کی آنکھ کے بارو میں گوشت بڑھ گیا تھا ۔ اس سے یہ چھپایا گیا ور یہ بنایا گیا کہ آنکھ چلی گئی وہ لڑکا اس وقت لایں میں بیٹھا ہوا ہے پھر اسکو کنچ کی آنکھ ڈالی گئی ۔ اسکو یہ معلوم بھی نہیں ہوا ۔ جب تکلیف ہونے لگی تو آپریشن کیا گیا اور کہا گیا کہ وہ اچھا ہوگیا ہے ۔ نسرین بانو کا واقعہ پھر اب نلگنڈہ میں ایسا واقعہ ہوا ۔ کیا لوگوں کو اندھا بنانے کے لئے منسٹری قائم کی گئی ہے ۔ آپکا ڈیارٹمنٹ انسانوں کے آنکھوں سے کھیل رہا ہے ۔ کچھ عرصہ پہلے نیلوفر میں بچوں کو ڈیٹال بلادیا گیا ۔ آپ

Sri A. Madan Mohan:—This case relates to 1978. We are in 1981. Very recently I received a letter from the Hon'ble Legislator On the receipt of the letter by the Hon'ble Legislator, immidiately that was referred to the Director of Family Welfare and Health. He has taken prompt action not only asking for the report of the D.M. and H.O. The Hospital Superintendent of Na'gonda, he has also appointed Dr. Hanumantha Reddy who is said to be a super specialist, to conduct an enquiry and have a report. This letter was received on 6th March 1981. Unless we get the enquiry report, anything at this junction for a Minister to say either on this side or that side would be Presumptuous.

شری سلطان صلاح الدین اویسی :— میرا لیٹر آپ کے پاس آنے کے پہلے ہی اس کی جانب سے ایک درخواست ڈائرکٹر صاحب کو دیگئی تھی لیکن آج تک کوئی جواب نہیں دیا گیا ۔ پھر وہ لڑکا میرے پاس آیا ۔ کیا یہ ضروری ہے کہ ایم ۔ ایل ۔ اے ۔ کا لیٹر آنے پر ایکشن لیا جائے ورنہ نہیں ۔ پبلک کی طرف سے کیا ریزنٹیشن ہو تو ایکشن نہیں لیا جاتا ۔

Sri A. Madan Mohan:—We have no such information Sir. In fact, it is the Hon'ble Legislator, when he brought this to my notice, immediately the Government took prompt action.

9-40 a.m.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, మంత్రిగారికి ఆరవ తేదీన వ్రాత్తరం వచ్చింది శాసనసభ్యుల నుండి, వారు వెంటనే చర్య తీసుకొని విచారణకు ఆర్డరు చేశామంటున్నారు. కాని అందరికి అదోశంక కలిగించే విధంగా ఏమి టంటే వదవ తెదవకు యిలా జరుగుతూ వుంటే ఎందుకు యీ ఎంక్వైరీ జరుగుతుంది? దానిని గురించి ఆలోచన చేయాలి. భయం కల్గిస్తే చెప్పకుండా వుండడం లేదు. ఎందుకు జరుగుతుందో ఆలోచించాలి. మంత్రిగారు అవగాహన చేయడం లేదు. మంత్రిగారిది తప్పు అనడం లేదు. ఈ డైరక్టరు అవగాహన చేయడం లేదు, డైరక్టరు తప్పు అనడం లేదు. కాని ఎందు మూలం గుర్తించి జరిగితే

ఏమైనా పిగ్లిజెన్స్ వుంటుందా? ఇలాంటివి రీఅక్కర్ ఒరుగకుండా వుట్టింగా తీసుకొనే చర్య ఏమిటి? ప్రశ్నార్థులు గత రెండు సంవత్సరాల నుండి వస్తున్నవి, మీరు నావద్ద యిన్ఫ్లేన్స్ లేదు అనడం యిప్పటివరకు పిటిషను యిచ్చి వుంటే అది ఏ స్టేజిలో వుంది, దానిపైన యాక్షన్ తీసుకోక పోతే బాధ్యులైన వారి మీద యాక్షను తీసుకుంటారా?

Sri A Madan Mohan:--Sir I share the anxiety of the Hon'ble Member. In fact, the Government is equally sympathetic about what has happened, whether it has happened due to the negligence of the Doctor or whether it was in the course of the proces it becomes incorrigible for the Doctor to do with the best of his capacity to save a particular patient, we do not know. That is who I said my expression from my side would prejudice the enquiry and so I shall not say. But as far as taking action is concerned we have already issued instructions. The Director has gone round hospitals and the Director of Health and Family Welfare-they have been coming to us in my tour also. I have convened the meetings of the Doctors and said that a single bad incident would make the efficiency of the entire Departmeit. Thousands of people get themselves cured and go. When we conduct Eye Camp, thousands of people get the eye sight back. Unfortunately due to the negligence of it may be in the nature of the situation that he cannot help it, these things do happen. I do understand the anxiety of the members. Government has never been indifferent to this. The Government is further more intrested to..... .

Mr. Speaker:—A drop of poison is enough.

Sri A. Madan Mohan:—A stinking fish will spoil the whole pond. Sarojini Devi Eye Hospital which is one of the premier Institutions in the entire South India, which has enjoyed the reputation for the last two to three decads, foreign expert came and appreciated, it is very unfortunate that an incident of this nature has happened. We are not giong back Suppose a doctor or a staff nurse or a person concering the Health and Medical Department does anything and it has been established that they have been negligent in discharging their duties, the Government has no intention what soever to shield them. On the contrary, the Government would take stringent action to see that the confidence which is shaky here and there would be restored.

Mr. Speaker:—The point of Mr. Venkaiah Naidu is not the action taken after the incident, but he wants to know what action you are going to take to prevent such situation. Dismissing a particular doctor would not restore the eye back.

Sri A. Madan Mohan:— Immediately after the incident of Naseem Banu, our Directors have been going round all the Hospitals

and in my tours also I have been convening meetings to see that such situation do not mar the image of the profession. In furtherance of that we will try to have the utmost control and if anything happens we are not going to spare That is all Government or any person in my poistion can do.

(శ్రీ యస్. జైపాల్ రెడ్డి :— అధ్యక్షా, ఒక కన్ను పోతే అమెరికాలో అయితే ఫెలు సూటు చేస్తే 10 రూపాయలు, 20 రూపాయలు అంటే ఎవరు కోర్టు ఆర్డరు వేస్తుంది . ఈ పోరి పని వున్నన్ని రోజులు యిటువంటి యాక్సిడెంట్సు అయ్యే అవకాశం వుంది. కనుక యిటువంటి యాక్సిడెంట్సు జరిగినప్పుడు విక్టిమ్సుకు రిలీఫ్ రూపంలో ఒక్కొక్కరికి ఒక కోడ్‌ను ఎవాల్వ్ చేస్తారా ?

Sri A. Madan Mohan :— It has to be really examined, you know Sir, being a lawyer that the Law of Torts is in existence in America but in our country there is no Law of Torts

మిస్టరు స్పీకరు:—లీగల్ సెక్షన్ కాలిటీస్ పద్దు.

Sri A Madan Mohan :— It has to be pushed upon in consultion with the Law Department. :—

Mr speaker:- You can think in terms of insurance for the patient.

sir A Madan Mohan:- I will certainly examine Sir.

ఆలోచన చేయడం లేదు. 2 నెలల తరువాత చెప్పవలసిన పరిస్థితి ఎప్పుడుంది మీరు 328, 409, 420 సెక్షన్ల విషయాలు చెప్పారు వీటి క్రింది కేసుల ఇన్ వెస్టిగేట్ కావాలన్నా, తప్పు చేసినవారికి సరైన శిక్ష పడాలన్నా ఆ ఎప్పుడు సాధ్యమవుతుంది అంటే ఆన్ ది స్పాట్ ఇన్ వెస్టిగేషన్ చేసినప్పుడే జరుగుతుంది తప్ప ఎప్పుడో చేస్తే ప్రయోజనంలేదు. పైగా వారు చెప్పిన మనస్తత్వం కూడా మనలో ఉంది. ఎక్కడైనా ఒక ఖూనీ జరిగిందనుకోండి వెంటనే ఇన్ వెస్టిగేషన్ చేస్తే సాక్షులు కూడా సాక్ష్యం చెప్పడానికి ముందుకు వస్తారు, కాలం గడిచిపోతే వాళ్ళు ముందుకురారు. Time is the healer ఇక రెండవది చట్టాలతో దీనిని పరిష్కారం చేయలేం. మనస్తత్వం కూడా డెవలప్ కావాలి. నేను చెపుకున్నా. పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడిదారీ చట్టాలు తప్పవు కాబట్టి ప్రైవేట్ ప్రాపర్టీ అనేది ఫండమెంటల్ రైట్స్ నుంచి తీసివేస్తే చాలావరకు కరప్షన్ పోవడానికి వీలుపుంటుంది కాబట్టి ప్రభుత్వం విషయం ఆలోచిస్తుందా?

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—వారు చెప్పినట్లు వెనువెంటనే జరగాలనేది చాలా సబబు. అందుకోసం స్పెషల్ ట్రిబునల్ ను ఏర్పాటు చేశాము ఇకరైట్ ఆఫ్ ప్రాపర్టీ గురించి చెప్పారు. కానిస్టిట్యూషన్ నుంచి ఆర్టికల్ 31 ను తీసివేశాక

(శ్రీ పూల సుబ్బయ్య :—రైట్ ఆఫ్ ప్రైవేట్ ప్రాపర్టీని ఫండమెంటల్ రైట్స్ నుంచి తీసివేస్తే తప్ప ఇవన్నీ పోవు.

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— తీసివేసాంకదా.

(శ్రీ పూల సుబ్బయ్య : — తీసివేసారు, అయితే రైట్ ఆఫ్ ప్రైవేట్ ప్రాపర్టీ అట్లానే ఉంది. అక్కడ తీసివేశారు కాని మన దగ్గర ఉన్న ప్రాపర్టీ ఎవరు తీసివేశారు. అందువల్ల ప్రాపర్టీ అనేది పోతే తప్ప లాభం లేదు

12-20 p.m.

(శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, గౌరవనీయులైన వ్యాయశాఖామంత్రి గారు చాల పరిశీలనతంగా సమస్యయొక్క లోతుపాతులను అన్ని విధాలా అన్ని వైపులనుంచి వివరించారు. ఈ చట్టంలో చేయవలసిన మార్పు చేర్పులన్నిటిలో వారికి ఉన్న విశేషానుభవాన్ని ఉపయోగించి చెప్పారు. ఈ విషయంలో మేము పొటీపడలేము. ఒక టెక్నికల్ పాయింట్ అడ్డం వస్తున్నది ఈ తీర్మానం ఆమోదం అయితే బిల్లు పోయేటట్లు వున్నది. బిల్లు ఉండాలంటే తీర్మానం ఉండకూడదు. వ్యాయశాఖ మంత్రిగారు వారు యిచ్చారు. తీర్మానాన్ని ఆమోదిస్తాము అన్నారు. గవర్నమెంట్ వైపు నుంచి సమగ్రమైన వివరాలు తెస్తాము అన్నారు. కాని ఆ బిల్లు మీరు కేంద్రప్రభుత్వంతో సంప్రదించి, రాష్ట్రాలవారు ఆలోచించి, వ్యాయశాస్త్రంలో అనుభవమున్న వారిని ఆలోచించి బ్రహ్మాండంగా తెచ్చేటప్పటికి ఎన్ని రోజులు అవుతుందో, తరువాత ఈ మంత్రిమండలంలో ఏ మార్పులు, చేర్పులు వీమి అవుతాయో మీరన్నిటిని దృష్టిలో పెట్టుకొని యింట్రొడ్యూస్ చేసిన బిల్లు త్వరగా వర్కింగ్ పద్ధతి కాగా వుంటుందని

తీర్మానాన్ని ఉపసంహరించుకుంటున్నాను. అయితే ఈ సందర్భంలో కొన్ని విషయాలు మాత్రం నేను స్పష్టం చేయాల్సి వస్తున్నది. కగప్షన్ అనేటప్పటికి-ము ంది మాట్లాడినా సమాజంలో ఆర్థిక వ్యవస్థ పునాది ఆ తరువాతనే రాజకీయం గాని న్యాయ శాస్త్రం గాని. సాంఘికం గాని. సాంస్కృతిక విషయాలు గాని, ఆధారపడి ఉంటాయి. ప్రభుత్వ నిధులను దుర్వినియోగ పరచడం ఎలా జరుగుతున్నదనే అంశాన్ని గురించి మాట్లాడేటప్పుడు గౌరవనీయులైన న్యాయశాఖామాత్యులు వివరించినట్లుగా ఈ పని చేసే వారంతా ఘరానా పెద్దమనుష్యులు సామాన్యులు కారు, ఈ ఘరానా పెద్ద మనుష్యులు ఏ ధైర్యంతో చేస్తున్నారు, ఏ ధైర్యంతో బ్రతుకుతున్నారు అంటే సూటిగా చెప్పాలంటే ఒకటే సమాధానం. రాజకీయంగా ఉన్నటువంటి అధికారాన్ని ఉపయోగించుకొని చేస్తున్నారు. అధికారాన్ని ఉపయోగించుకొని బ్రతుకుతున్నారు. ఈ సమస్యకు రాజకీయ స్వరూపం లేదంటే మాత్రం నేను న్యాయ శాఖ మంత్రిగారితో విభేదించవలసి వస్తుంది. ఏ పార్టీ వారు చేస్తున్నారు ఎమిటి అంటే ఎవరుచేస్తే వారు. కమ్యూనిస్ట్ పార్టీ గాని. కాంగ్రెస్ గాని. నేను పార్టీల విషయంలోకి పోవడం లేదు. కేరళలో మార్క్సిస్టు పార్టీ వారు తప్పు చేస్తే పట్టండి పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వారు తప్పుచేస్తే పట్టండి. మేము వద్దనలేదు. పార్టీలతో నిమిత్తం లేదు. రాజకీయ స్వభావం అనేది దీనికి వున్నది రాజకీయమైన అధికారంతో యిది నాగించబడుతున్నది. సమగ్రంగా విచారణ జరిపినప్పుడే ఎవరు ఏమి చేస్తున్నారనేది తేలుతుంది. అప్పుడే అది సాధ్యం అవుతుంది. సివిక్ సెన్స్ అని ఉన్నదని వారు చక్కగా చెప్పారు. గాని వాస్తవంగా చూసేటప్పటికి వ్యక్తిగతమైన ఆస్తి అంశంలో వున్నది. ఎవరు ఎక్కువ సంపాదించుకుంటే వారు అంత గౌరవ ప్రదంగా చలామణీ అవుతున్నారు. ఎవరు ఎంత దోచుకొని సంపాదించుకుంటే దానిని ముట్టుకునే నాధుడు లేడు. నీతికి నిజాయితీకి కట్టుబడి ఉన్న వాడు కూటికి గుడ్డకు కరువై బజారుల పాంటి తిరగవలసిన పరిస్థితి వస్తున్నది. అటువంటప్పుడు సివిక్ సెన్స్ అనేది ఎక్కడ నుంచి వస్తుంది. సివిక్ సెన్స్ అనే టటువంటి వాటికి అణగద్రొక్కేస్తున్నారు. వాళనం చేసి పారేస్తున్నారు. మీరు పెంచుతున్న సివిక్ సెన్స్ ఏమిటంటే—బాగా దోచుకో. బాగా వినవచేసుకో. నిన్ను అనే వారు లేరు. కావాలంటే బేరర్ చాండ్స్ తీసుకువస్తాము అంతా ఏదైనా తీసుకువస్తాము అని చెప్పుతున్నారు. వది ఉన్నప్పటికి మొత్తం మీద ఈ విషయాలన్నిటిని ప్రభుత్వం వారు తప్పనిసరిగా ఆలోంచించాలి. సమగ్రమైన చట్టం తెచ్చే ఉద్దేశ్యంతో సానుకూలంగా వారు సమాధానం యిచ్చారు. ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటున్నాను. మా బిల్లు అమలులో ఉంటుంది.

I am withdrawing my resolution.

Chairman :— Alright. The question is :

Leave be granted to withdraw the following resolution ;

re Need for extra-assistance to the victims of hail-storm from 10th to 13th March, 1981.

"This House recommends that a self-contained Bill be brought before the Legislature with regard to detection, investigation, enquiry, trial and imposition of various liabilities and appropriate punishment regarding misappropriation of public funds are recommended by the Committee on Public Accounts in the fifth report presented to the House on 27th March, 1981."

The motion was adopted and resolution was withdrawn.

re : Need for extra assistance to the victims of hail storm from 10th to 13th March, 1981.

Sri D. Chinna Mallaiah :— Sir, I beg to move :

"This House recommends to the Government the need for the extra assistance to the victims of the large scale hail storm from 10th to 13th March, 1981 besides the normal assistance."

Chairman :— Resolution moved.

శ్రీ డి. చిన్నమల్లయ్య :— అధ్యక్షా, పోయిన 10 వ తేదీనుంచి 13 వ తేదీ, 14వ తేదీవరకు మన రాష్ట్రమంతటా అలముకొన్న వడగండ్ల వాన వల్ల వచ్చిన నష్టాలను కడగండ్లతో చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలలో తెలంగాణ ప్రాంతం అంతటా ఈ వడగండ్ల వాన వల్ల కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లినదని చెప్పక తప్పదు. ప్రాణ నష్టం, పైరుల నష్టం, యిళ్ళ నష్టం, నిలనీడ, తినడానికి తిండిలేనటువంటి పరిస్థితిలో ఏర్పడిన ఘటనలు యింతకుముందు ఫోన్‌లో వల ఈ విషయాలు అందినవి యివన్నీ మనకు తెలియనివి కావు. కరీంనగర్, హుస్నాబాద్ ఈ రెండు తాలూకాలలో 20, 22 గ్రామాలలో వడగండ్ల వర్షం పడింది. విన్నటి వరకు ఆ ప్రాంతంలో యింకా వడగండ్లు పడుతూనే ఉన్నాయి. ఒక్కొక్కపాటి పావు కిలో నుంచి 12 కిలోల రాళ్ళు వరకు పడినాయి. వాటిని కరీంనగర్ జిల్లాకు చేర్చి కలెక్టరు ఆఫీసుముందు వేస్తే కలెక్టరు కూడ యిసేమిటి ? యింత పెద్ద రాళ్లా, ఇవిరాళ్లు కాకపోవచ్చుగదా, మీరు ఏదో తీసుకవచ్చారు అనేటటువంటి వాదన వాదించిన ఘటన కూడ కళ్ల బడుతున్నది. 12 కిలోల రాళ్ళు పడ్డ తరువాత అక్కడ ఏమి మిగుతుంది ? 11వ తేదీనాడు వర్షంపడింది. 12వ తేదీనాడు తిమ్మాపూర్, ముంజంపల్లి దాదాపు 10 గ్రామాలు నేను పర్యటన చేసి వచ్చాను. ఆ గ్రామాల యొక్క పరిస్థితి చూస్తే ఆ దీనావస్థను చూస్తే వారి గోడును వింటే చాలా కఠోరమైన పరిస్థితులు జరిగినాయి. తిమ్మాపురం గ్రామాలు 750 యిళ్లు ఉంటే 750 యిళ్లు పెంకుతీకుండా పగిలిపోయినాయి. 750 యిళ్ల పైన ఉండే ఆ పగిలిపోయిన పెంకులను క్రింద పెట్టడం కాదు. ఊడ్చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. 750 యిళ్లు మొత్తం అక్కరకు రాకుండా పోయినాయి. 750 యిళ్లే కాదు. అక్కడున్నటువంటి పైరులు తోవ్వ, వరి, గోధుమ తదితర పైరులు, టమాటా

మొదలైన కూరగాయపంటలు పోయినాయి. కనీసం పట్టణానికి దగ్గరగా ఉండి రోజూ కూరగాయలు పండించుకొని కూరగాయలతో సరుకు పెట్టుకొని వ్యాపారం చేసుకొనే వాళ్ళు ఉన్నారు. [illegible] పైరులన్నీ [illegible] మీరందరూ [illegible] లధికారులు అందరూ వెళ్ళారు [illegible]

(విఘ్నం ఏర్పడి కొంతసేపు ఆగింది)

లేకుండా పోయింది. గుమ్మిదమీకి ఉన్న వరి [illegible] ఎకరాలు పైగా నష్టం అయినట్లు అంచనా. సగటున 20, 30 గుంటలు [illegible] పోయినట్లు. గొర్రెలకాపరి ఒకడే ఎక్కువ [illegible] పైగా లకాడి ఉన్నవాడు టీ చాలా [illegible] గాయాలు [illegible] పరిస్థితి కనబడలేనటువంటి పరిస్థితి ఎర్పడింది. [illegible] వారి పరిస్థితి దీనంగా పట్టించుకొనేవారు [illegible] తిమ్మాపూరు రెండు గ్రామాలు కలిసి ఉన్నాయి. తిమ్మాపూర్ లో [illegible] ముంజంపల్లిలో అదే పరిస్థితి. [illegible] 42 కోళ్ళు ఫారాలు అయిచ్చారు. ఒక్కొక్కరికి ఇరవై మిగిలిన వన్నీ [illegible] అయిచ్చారు. లక్షలు జీవనోపాధిగా గడపకొంటున్న [illegible] పూర్తిగా ధ్వంసం అయిపోయినాయి దాదాపు 1 కోళ్లు చచ్చిపోయినాయి. మిగిలి ఉన్న కోళ్లు చలి రాళ్ళ వర్షానికి తట్టుకోలేని పరిస్థితిలో గుడ్లు పెట్టకుండా యిక మందు వాటి [illegible] పూర్తిగా తీసుకొని పోయిన దశలో ఉన్నాయి కోళ్ళఫారాల మీద దాదాపు 60 వేల రూపాయల నష్టం తాటి వృక్షాలన్నీ దెబ్బతిన్నాయి. కాళ్లు పడిపోవడం జరిగింది. చలి వల్ల రాళ్ళ వర్షాల వల్ల లొట్లు పగిలిపోయి నందువల్ల ఆ కూళ్లు పూర్తిగా ఎండిపోయి కలు రాకుండా పోయిన పరిస్థితి ఏర్పడింది. ఒక వృక్షాన్ని, ఒక పక్షిని లేదు అని చెప్పడానికి మొత్తం వృక్షాలతో [illegible] పైలు, గుళ్లలో సహా అంతా తుడిచి పెట్టడం అనేది జరిగింది.

ANNOUNCEMENT

Re :— Election of Deputy Speaker.

Mr. Speaker :— Under Rule 8 of the Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly I have to read out to the House the names of Members who have been duly nominated for the Deputy Speakership together with the names of 12-30 p.m. proposers.

1. Sri A. Eshwara Reddy proposed by Sri T Anjaiah.
2. Sri A. Eshwara Reddy proposed by Sri K Prabhakara Reddy.
3. -do- proposed by Sri E. Ayyapu Reddy.

4.	Sri A. Eswara Reddy	proposed by Sri Bhattam Sreerama Murthy.
4.	-do-	proposed by Sri Poola Subbaiah.
6.	-do-	proposed by Sri I. Ramakrishna Reddy
7.	-do-	propoeed by Sri B. T. L. N. Choudhary.
8	-do-	proposed by Sri K B. Siddaiah.
9.	-do-	proposed by Sri B Rama Rao.

As Sri A Eshwara Reddy is the only candidate who has been duly nominated, I declare that Shri A. Eshwara Reddy has been duly elected to the office of the Deputy Speaker.

Felicitations To The Deputy Speaker

Mr. Speaker i— Shri A. Eshwara Reddy, born on July 1, 1934, at Thukivakam, Renigunta (Son Sri A. Venkata Subba Reddy) was educated at Christian College, Presidency College and Law College of Madras and took M A. degrees in Politics, Economics, and History and B. L , Degree . He married Dr. (Smt) Ramanammo. He is having a son and a daughter. He is an Advocate and Agriculturist. He took active interest in organising Student Congress Served on the Sree Venkateswara University Syndicate for twelve years having got elected always from Graduates' Constituency to the Senate. Also served on the A. P. Agricultural University Maraging Committee for five years having got elected from the Assembly Constituency.

Served on the Osmania University Senate for three years from the Assembly Constituency and Director of Chittoor District Co-operative Central Bank and other District Organisations. He started Private Sri Srinivasa Junior College at Renigunta from the Scratch being its President and Correspondent of Renigunta Education Society Vice-President, State INTUC, Council.

He got elected to State Assembly in 1967 from Tirupathi with record majority in India for any Assembly Constituency. Got elected for the second time from Tirupathi Urban Constituency.

He is elected now unanimously as Deputy Speaker to day, 27th March 1981. With his varied experience in various fields, I am sure he will serve his best to the post to which he is elected now with the acclaim of all the Parties, groups and Individuals of this August House

శ్రీ టి. అంజయ్య:—అధ్యక్షా, ఈశ్వరరెడ్డిగారు అన్ అపోజ్డుగా ఎలెక్టు 12.35 p. m
అయినందుకు ఆయనకు మా పార్టీ తరపున, నా తరపున కూడా అభినందనలు తెలుపుతున్నాను. ఈ ఎలక్షన్ యూనానిమస్‌గా జరగడానికి ప్రతిపక్షనాయకులు సహకరించినందుకు వారికి కూడా నా తరపున అభినందనలు తెలుపుతున్నాను.

అధ్యక్షా, ఈశ్వరరెడ్డిగారు ట్రేడ్ యూనియన్ వర్కర్‌గా అయన నాకు తెలుసు. టెక్స్‌టయిల్స్‌లో వారు ట్రేడ్‌యూనియన్ లీడర్‌గా వుండి వారు చాలా సంవత్సరాలనుంచి ఆయనతో నాకు పరిచయం వున్నది. సామాన్య కుటుంబంలో పుట్టినవారు ఎప్పుడూ ప్రశాంతంగా వుంటూ, వారు యీ హౌస్‌ను ప్రశాంతంగా వుండే విధంగా కండక్టు చేస్తారని నేను ఆశిస్తున్నాను. మీరు కూడా ఈ హౌస్‌ను చాలావరకు బాగా నడిపిస్తున్నారు. దేశంలోవున్న వాతావరణాన్ని బట్టి, అప్పుడప్పుడు యిక్కడ కొంపాలు వస్తూవుండవచ్చు దానిలో మరే ఉద్దేశమూ ప్రభుత్వానికిగాని, నాకు గాని వుండవని మనవి చేస్తున్నాను ఇక్కడ కూర్చున్నప్పుడు కూల్‌గా ఉంటాము. బయటి వాతావరణం ఎన్నో ట్రెషర్స్‌తో కూడి వుంటుంది. అందువలన యిక్కడ అప్పుడప్పుడు అటువంటి వాతావరణం వస్తూ వుంటుంది. ప్రతిపక్షం వారికి కూడా వస్తూ వుంటుంది. నాకు కోపం వచ్చినప్పుడు పత్రికలలో హెడ్‌లైన్స్‌లో వస్తుంది ఎగ్జిటోరియల్ వ్రాస్తారు. ప్రతిపక్షం నాయకులు ఒల్లలు గుద్దినప్పుడు మాత్రం వ్రాయరు. అపోజిషన్‌కు ప్రివిలేజెస్ ఉంటాయి. తమరేవిధంగానయితే హౌస్‌ను నడిపిస్తున్నారో అదే విధంగా ఈశ్వరరెడ్డిగారు కూడా నడిపిస్తారని నేను ఆశిస్తున్నాను. ప్రశాంతమైన వాతావరణంలో వారు నడిపిస్తారనే నమ్మకం నాకు ఉంది. అధ్యక్షా, హౌస్‌లో కూడా అప్పుడప్పుడు భేదాభిప్రాయాలు కలుగుతూవుండవచ్చు. ఎన్నో ఇస్యూస్ వస్తుంటాయి. యాంటి-రిజర్వేషన్స్ ఇస్యూ, వాటర్ ఇస్యూ, కాస్టు-కమ్యూనిటీ ఇస్యూ యివన్నీ వచ్చినప్పుడు మీతో, వారితో మాట్లాడి, యునానిమస్‌గా వాటిని పరిష్కరించేసుకోగలమని నా వుద్దేశం. అది మీ సహాయంతో తప్పకుండా సాధిస్తామనే నమ్మకం నాకు వుంది. ఈశ్వరరెడ్డిగారు కూడా దీనికి తోడ్పడతారని ఆశిస్తున్నాను. మేజర్ ఇస్యూస్ అపోజిషన్‌తో మాట్లాడి మనం ముందుకు పోతున్నాం. ఈ క్రెడిట్ మా పార్టీకే కాదు, వారికి కూడా చెందుతుంది. రాష్ట్రం ప్రశాంత పరిస్థితులలో అభివృద్ధి చెందడం అవసరం. నేను హౌస్‌లో లేనని వారు అప్పుడప్పుడూ అంటుంటారు. ఆ విషయమై కూడ నేను చెప్పాలనుకుంటున్నాను. ఇంతకుముందు చీఫ్‌మినిస్టర్సు వారి పోర్టుఫోలియోస్ వారు పెట్టుకున్నారు. నేను ఏ పోర్టుఫోలియో పెట్టుకోలేదు, నేను ప్రజలతో సంబంధం పెట్టుకుని వుంటున్నాను. బై ఎలక్షన్స్, ఇతర్రా అనేక విషయాలున్నాయి. మీకు చెప్పాను. హౌస్‌ను డిగ్రేడ్ చెయ్యాలని నా వుద్దేశం కాదు. హౌస్ యీజ్ సుప్రీం. హౌస్‌కు డిగ్నిటీ వుంది. ఈ విషయంలో నన్ను అపార్థం చేసుకోవద్దని నేను వారిని ప్రార్థిస్తున్నాను. ఈశ్వరరెడ్డిగారు కూడా అన్నివిధాలా, మా పార్టీ తరపున వారికి కూడా ఎక్కువ అవకాశాలు యిచ్చే ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను. జై హింద్.

(శ్రీ ఎన్. ఈశ్వర్ :—అధ్యక్షా, డెప్యూటీ స్పీకర్‌గా శ్రీ [illegible]గారు ఏకగ్రీవంగా ఎన్నికైన [illegible] సందర్భంలో [illegible] పార్టీ [illegible] వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నాను. వారి జీవిత విశేషాలు మనం ఎవరికంటే చెప్పాలి కాబట్టి నేను వాటిని [illegible] చేయదలచుకోలేదు. వారి పేరే రామలింగం. జీవిత, అనేక సంవత్సరాలు [illegible] సభ్యులుగా వీరిని, [illegible] వెంకటేశ్వర అగ్రికల్చర్ యూనివర్సిటీ సెనేట్ మరియు [illegible] కమిటీలలో వారికి వున్న అనుభవంతో [illegible] అనేక బాధ్యతలు [illegible] చైర్మన్‌గా పండిత నిర్వహించారు. గతంలో అనుభవం, వీరున్నంటి [illegible] వారు [illegible] మరిన్ని మరి దానాన్ని తీసుకువస్తారని మేము [illegible]. [illegible] [illegible] పట్టుగా చెప్పడం [illegible] 12-40 p.m. మొదటి [illegible] [illegible] అనీ ముగించారు. [illegible] సంవత్సరాలు [illegible] మేము [illegible] [illegible] సామాన్య విషయాలలో [illegible] సమస్యల గురించి చెప్పగలరు కాబట్టి [illegible]. తెలుగు [illegible] సమస్యలు. ఆంధ్రప్రదేశ్ [illegible] కోసం [illegible] ఉండకూడదు. ఈ విషయంలో [illegible] అన్ని [illegible] సమస్యలను [illegible] సమస్యలపై మేము [illegible]. రాష్ట్ర [illegible] సైద్ధాంతిక [illegible] సహకారం ఇవ్వడానికి [illegible] సహకారం ఇవ్వడానికి [illegible] ముందుండి పోరాడే [illegible] మేము ఒక్కరం అని సగర్వంగా చెప్పుకోడానికి వెనుకాడడం లేదు. మంచి వాతావరణం ఆరంభం నుంచి అంతం వరకు వుండి ఈ మంచి వాతావరణం కొనసాగాలనే కోరుతున్నాము. ఇక్కడ హౌస్‌లో [illegible] తప్పకుండా తప్పనిసరిగా వుంటాయి. లేకపోతే లైవ్ వుండదు [illegible] వుండదు. అప్పుడప్పుడు [illegible] పడుతూండాలి. అందరం కలిసి [illegible] రాష్ట్ర అభివృద్ధికి తెలుగుజాతి [illegible] కోసం పని చేయడమే ప్రధాన లక్ష్యం.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఈశ్వర రెడ్డిగారు నాకు మిత్రులు. వారు నేను వెంకటేశ్వర యూనివర్సిటీ సెనేటు మెంబర్లుగా వున్నాము. వారు సిండికేట్ సభ్యులుగా కూడా నిర్వర్తించారు. సెనేటు, సిండికేటు, సహకార బ్యాంకు ఎస్టిమేట్సు కమిటీ, ప్యానల్ ఆఫ్ చైర్మెన్ వంటి అనేక ప్రజా సంస్థలలో ఆయన పని చేసారు. టెక్స్‌టైల్ వర్కర్సు యూనియన్‌కు ఛేర్మెన్‌గా వున్నారు. ఆయనకు వున్న వివిధములైన అనుభవాలు దృష్ట్యా శాసన సభా కార్యక్రమాలలో ఆయన వన్నె తెస్తాడని నాకు నమ్మకం వుంది. సభా గౌరవాన్ని దిగ్విజయం

పెంపొందించడానికి ఇతోధికంగా తోడ్పడతారని ఆశిస్తున్నాను [illegible] కొన్ని పిట్ట సమస్యలు, సమస్యలు వస్తూంటాయి వాటిని తగిన రీతిలో కంట్రోలు చేయడం ధ్యేయంగా పనిచేయాలి అది ప్రతిపక్షం ప్రభుత్వం పని పూర్తి చేసినప్పుడే సార్థక్యం అవుతుంది. స్పీకరయిన వెంటనే రాజకీయ కోణాన్ని వదిలి పెట్టాలని చెప్పారు. చెప్పడం తేలిక ఆచరణలో కష్టతరంగా వుంటుందని తెలుసు. హౌస్‌లో కూర్చున్నప్పుడు డైరెక్షన్స్ రిగ్యులేషన్స్ చేయాలి స్పీకర్ గారు ఇటీవల కాలంలో చేస్తున్నది సబబుగా వుంది. అదేవిధంగా ఈ గ్యాలరీని కూడా వ్యవస్థీకరించి మన శాసన సభకు దేశంలోని శాసన సభలలో వన్నె తెస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ గోతు లచ్చన్న : అధ్యక్షా, మిత్రులు ఈశ్వర్ రెడ్డి గారిని డిప్యూటీ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకొనినందుకు నేను కూడా పార్టీ పక్షాన [illegible] అభినందిస్తున్నాను. ప్రత్యేకంగా ప్రాంతానికి ఉండే ఈ చాన్సు ఈశ్వర్ రెడ్డి గారికి లభించినందుకు ఈశ్వర్ రెడ్డి గారని అభినందించడం చాలా ప్రతిభావానికి నిదర్శనమైనటువంటిది. సామ్యులు, ఎవరి మనస్సులు నొచ్చుకోకుండా [illegible] కూడా వ్యవహరించి మన శాసన సభకు దేశంలోని శాసన సభలలో వన్నె తెస్తారని ఆశిస్తున్నాను.

سری سلطان صلاح الدین اویسی: جناب اسپیکر صاحب - مبارکباد دینے والے کو مبارک باد دینے کا ایک روایتی انداز ہوتا ہے۔ بعض وقت انتخاب کے وقت مبارکباد تو دیجاتی ہے لیکن بعد میں پچھتانا پڑتا ہے۔ میں سب سے پہلے آپ کو مبارکباد دیتا ہوں کیونکہ آپ کے بہ حیثیت اسپیکر انتخاب کے وقت میں ہندوستان سے باہر تھا۔ اگر اس وقت میں آپ کو مبارکباد دیتا تو وہ ایک روایتی انداز کی مبارکباد ہوتی۔ لیکن اب میں آپ کو سچے دل سے مبارک باد دیتا ہوں کیونکہ وہ میرے دل کی صحیح ترجمانی کرتی ہے۔ جتنا عرصہ میں نے آپ کو دیکھا اس عرصہ میں مجھے معلوم ہوا کہ آپ کا رویہ بہت اچھا ہے۔ کئی اسپیکروں کو میں نے دیکھا ہے لیکن آپ کے ہمدردانہ رویہ سے مجھے بڑی خوشی ہوتی ہے۔ اس لئے میں آپ کو مبارکباد دیتے ہوئے خوشی محسوس کر رہا ہوں۔ دوسری طرف شری اینور ریڈی ڈپٹی اسپیکر منتخب ہوئے ہیں ان کے کام کرنے کا بھی ہم کو تجربہ ہے آپ خلوص کے ساتھ اقلیتوں کے مسائل پر غور کرنے کا موقع دیتے ہیں۔ لیکن جناب اسپیکر صاحب۔ آپکی جو ہمدردانہ روش ہے وہ

قابل مبارکباد ہے۔ اس کے ساتھ ہی ساتھ مجھے کہنا یہ کہنے کا موقع دیجئے کہ جس شخص کی نظر انتخاب آپ پر پڑی یعنی اچھا صاحب کی وہ بھی داد مبارکباد ہیں۔ انہوں نے اسپیکر اور ڈپٹی اسپیکر دونوں کو اچھا انتخاب کیا اور ہم کو اس کی بڑی خوشی ہوئی۔ یہ روایتی انداز کی خوشی یا غم نہیں جس طرح کہ عام طور پر کسی کے مرنے پر سرسری صور پر کہا جاتا ہے انکی موت ناقابل تلافی نقصان ہوا وغیرہ۔ لیکن اب جو میں مبارکباد پیش کر رہا ہوں وہ حقیقت پر مبنی ہے۔ مجھے بڑی خوشی ہیکہ اچھا انتخاب ہوا۔

(శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అధ్యక్షా, ఈశ్వర రెడ్డి ప్రభుత్వ పక్ష సభ్యుల అభిమానాన్ని ప్రతిపక్ష సభ్యుల అభిమానాన్ని పొందేను ఆమోదాన్ని చూరగొని ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ఈశ్వర రెడ్డి గారిని ప్రతిపక్షాన్ని అభినందిస్తున్నాను. ఈశ్వర రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి. ఎం.ఏ.బి. ఎల్. మద్రాసు యూనివర్శిటీలో గోల్డ్ మెడలిస్టు పొంది న్యాయవాద వృత్తి చేపట్టి అందులో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నవారు. ఎనిమిది సంవత్సరాలుగా శాసనసభలో ఉంటూ అనుభవజ్ఞుడైన శాసన సభ్యునిగా మంచి పేరు సంపాదించుకున్నాడు. విద్యా రంగాలలో ప్రమేయం కలవారు. విద్యా సంస్కారం గురించి యూనివర్శిటీ గురించి ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాక స్వయంగా ఒక కళాశాలను నిర్వహిస్తూ విద్యా శాఖలో తనకున్న అభిరుచిని అభిమానాన్ని వ్యక్తం చేసుకున్నాడు.

12.50 p.m. కోల్డ్ యూనియన్ రంగములో ప్రవేశించారు అన్ని రంగాలలోకి రావాలంటే సామాన్యమైన విషయం కాదు. స్టేట్ ఐ ఎన్ టి యుని. వైస్ ప్రెసిడెంటుగా వచ్చారు. పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీలో సభ్యుడిగా ఉన్నప్పుడు నాకు క్లోజ్‌గా తెలుసు. తరువాత ఆ స్థానమునుంచి నేను తప్పుకోవడం చేశాను. ఆ తరువాత వారు చైర్మన్ అయినారు. కమిటీని బాగా నడిపారు. అన్నింటికన్న మించి పేనల్ ఆఫ్ చైర్మన్ లో 8 సంవత్సరాలనుంచి వున్నారు. చాల మంది సభ్యులు పొలిటికల్ ఎన్.ఎం.ఆర్.పి ని ఎప్పుడు పెర్మనెంటు చేస్తారు అని అడిగారు, మా ముఖ్య మంత్రి అంజయ్యగారి నాయకత్వం క్రింద ఎన్ ఎం. ఆర్.పి పెర్మనెంటు చెంటనే అవుతారని బుజువు చేశాం. అన్నింటికన్న మించి చాల ప్రశాంతముగా, చిరు నవ్వుతో నిండుగా కూర్చొని సభా కార్యక్రమాలను నిర్వహిస్తారు. కోపతాపాలతో ఉద్రేకమైన వాతావరణంలో కూడ ఏమాత్రం చలించని స్థితప్రజ్ఞునివలె అక్కడ అధ్యక్షస్థానములో కూర్చొని వుండడం హర్షణీయమైన విషయం. తమ అనుభవాన్ని, ఆయన ప్రశాంతతను క్రోడీకరించి ఈ సభా కార్యక్రమాలు చాల దిగ్విజయముగా జరుగుతాయనడంలో సందేహం లేదు. మీకు, వారికి మా పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియచేస్తూ విరమిస్తున్నాను.

(శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా, దేశములో ఇప్పుడు కోల్డ్ యూనియన్ నాయకులకు సమయం దొరికినది. దేశ స్వాతంత్ర్య పోరాటములో

పాల్గొని రికార్డు, ఇండియాయి దేశాయిగారు, గుల్జారిలాల్ నందాగార్ల తరువాత 80 సంవత్సరాలు దాటి వచ్చింది. ఇప్పుడైనా టి. అంజయ్యగారు ముఖ్యమంత్రి కావడం, వారి కాబినెట్‌లో మేమంతా వుండడం, జరిగింది. ప్రత్యేకముగా ఈశ్వరరెడ్డిగారు ట్రేడ్ యూనియన్ నాయకుడుగాబట్టి ఈ సమయములో వారికి నా శుభాకాంక్షలు తెలుపుకొన్నాను. ట్రేడ్ యూనియన్ మూవ్‌మెంట్ ఎంత కష్టభరితమో వస్తుందో తెలుసు. ఆ రంగములో వుంటే లెజిస్లేటరుగా రావాలి. ప్రభుత్వంలోకి రావాలి అని ఆ వున్న నాయకులు చాలామంది వున్నారు. మన ముఖ్యమంత్రిగారు 35 సంత్సరాలు ట్రేడ్ యూనియన్ నాయకుడిగా వుండి ట్రేడ్ యూనియన్ నాయకుడైన ఈశ్వర రెడ్డిగారిని డెప్యూటీ స్పీకర్‌గా సెలక్ట్ చేసినందుకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ప్రత్యేకంగా ఈశ్వరరెడ్డిగారికి నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. అప్పుడప్పుడు శాసనసభలో తీవ్రమైన గాలులు వీస్తూ వుంటాయి. ప్రతిపక్షాలవారు ప్రపోగేషన్ చేసే సమయాలలో అవి సుడిగాలులుగా మారకుండా ఈ హౌస్‌ని చక్కగా నడుపుతారని ఆశిస్తూ వారికి మరొక్కసారి శుభాకాంక్షలు తెలియచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎన్ జనార్దనరెడ్డి :— నేను ఇంతవరకు ఏ సమయంలోను మా లీడరుగారు మాట్లాడినతరువాత శుభాకాంక్షలు అందించలేదు. ఈశ్వరరెడ్డిగారికి సంబంధించి ఒక ప్రత్యేకత వుంది మేమిద్దరం రేణిగుంటలో వున్న హైస్కూలులో చదువుకున్నాం. ఆ స్కూలు ఈ సంవత్సరం సెంచెనరీ చేసుకొంటున్నది. చదువుకునే రోజులనుంచి ఈశ్వరరెడ్డిగారు రాజకీయాలలో పరిపేక్షించాలనుకొంటే నేను బడివదలుతులు కావాలనుకునే కోరిక నాకు వుండేది ఇద్దరం రాజకీయాలలో కలుసుకున్నాము. అయన నెల్లూరు జిల్లా అల్లుడు. చిత్తూరు జిల్లావారు చాలామంది నెల్లూరు జిల్లా అల్లుళ్ళుగా వున్నారు. చెంగారెడ్డిగారు నెల్లూరు జిల్లా అల్లుడే. నెల్లూరు జిల్లా పిల్లను చేసుకుంటే భవిష్యత్తు వుంటుందనే దానికి ఈ సాదృశ్యము చెప్పాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— డబ్బుకూడా వస్తుంది.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :— అది కూడా చెబితే బాగుండదని చెప్పలేదు. ఈశ్వరరెడ్డిగారు నేను వెంకటేశ్వర యూనివర్శిటీ పరిపాలనా కమిటీ పిండికేట్‌లో 6, 7 సంవత్సరాలు సభ్యులుగా పని చేశాము. పెద్దలు చెప్పినట్లు ఈశ్వరరెడ్డి గారు ఓర్పుతో, నవనవముతో పని చేస్తారు. అయ్యపురెడ్డి గారు చెప్పినట్లు సక్సెస్‌ఫుల్ పొలిటీషియన్. ఒక మారు నా సలహాకు వ్యతిరేకముగా ఎం. ఎల్. సి. గా పోటీచేసి ఓడిపోయారు. వారు ఓడిపోవడానికి నేను కారణమని నాకు బాధ కలిగి 1978 లో కాంగ్రెస్—ఐ పార్టీ తరపున నిలబడాలన్నపుడు వద్దు శాసనసభకు పోటీచేయదలచు కోలేదు. అనిచెప్పారు. గట్టిపోటీ పెట్టి తప్పు చేశాము, మీరు శాసనసభకు రావాలని చెప్పడంవల్ల శాసన సభ్యులైవారు. చాల హుందాగా ప్రవర్తించే వ్యక్తి. ఈరోజున ఈశ్వరరెడ్డిగారివి డెప్యూటీ

స్పీకరుగా నిర్ణయించడం, ప్రతిపక్షాలవారు సహకరించడం ఒక మంచిపని. ఇంత కాలానికి వారికి న్యాయం జరిగింది. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్గింది. డెప్యూటీ స్పీకరుగా గాని, చేర్మన్‌గా గాని వుండి ఆధ్యక్ష స్థానము నలంకరించడం అంత సులభము కాదు. కొంచెము కష్టముగానే వుంటుంది అయినా మీరు న్యాయము చేస్తున్నారు. ఈశ్వరరెడ్డిగారికి ఒక్కటే మనవి చేస్తున్నాను. ప్రతి శాసనసభ్యుడు సక్రమంగా వున్నాడు. ఎలక్షన్ మాత్రమే వుండాలి అని తగాదాలు పడ్డారు. సాధారణముగా మనిషి తాను ఎడమొహమే పెట్టి వుంటారు. ఎప్పుడూ అటు పైపు ప్రపంచం ముఖం పెడుతుంది. ప్రజాస్వామ్యములో శాసనసభ్యునిగా ఎన్నికయిన తరువాత సభలో ఇక్కడ మాట్లాడాలి వారి ప్రాంతాల న్యాయం కోసం చాలానే శాసన సభ్యులకు వుంటుంది. అది ఏ పార్టీలోయినా కావచ్చు ప్రత్యేకించి యువకులు వున్నప్పుడు మనస్సులో పెట్టుకొని చాలామంది ప్రోత్సాహం ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. చాలా సంతోషంగా వుంది. ఉన్నవిద్య చదువుకొన్న వ్యక్తి. వారు ఈ ధార్మికతను స్వీకరించడం సంతోషంగా వుంది అని మనవిచేస్తూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ వి. టి. ఎల్. ఎన్. చారి :— ఈ ఆరవ శాసనసభకు తమ తరువాత ఉపసభాపతిగా అగరాల ఈశ్వరరెడ్డిగారు ఏకగ్రీవముగా ఎన్నిక కావడం ఇందిరాగాంధిగారి నేతృత్వంలో ఇందిరాకాంగ్రెస్ పార్టీని నడుపుతున్న అంజయ్యగారి సారధ్యంలో వున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజయగాలలో ఇది ఒకటని జ్ఞప్తికి తెస్తున్నాను. అలవాటు తప్పడంలేదు. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినతరువాత ప్రతి ఎన్నిక ఏకగ్రీవముగా జరుగుతున్నది. ఇంత ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చరిత్రలో సువర్ణాక్షరాలలో లిఖించదగిన ఘట్టము. పార్లమెంటు ఎన్నికలలో గాని, అసెంబ్లీ ఎన్నికలలో గాని నామమాత్రపు పోటీ వున్నా ఏకగ్రీవంగా వచ్చే అవకాశం వుంది. ఈ పరిస్థితికి సహకరించిన ప్రతిపక్షాల వారిని అభినందిస్తున్నాను. ఈ అనుకూలమైన వాతావరణమును కల్పించిన ప్రకృతి సిద్ధమైన దైవదత్తమైన పరిస్థితులకు పాలకపక్షాన్ని అభినందించుకోవలసిన అవసరం వుంది. అభివందనీయమైన వాతావరణములో అగరాల ఈశ్వరరెడ్డిగారు డెప్యూటి స్పీకరుగా ఎన్నికయినారు వారు ఈ పదవి మంచితనంగా, గౌరవంగా నడిచే పరిస్థితులను కలుగచేస్తారని, వారికి అటువంటి శక్తిసామర్థ్యాలను పరమేశ్వరుడు ప్రసాదించాలని ప్రార్థిస్తూ ఆయన తగిన విధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— మిత్రులు ఈశ్వరరెడ్డిగారు ఈరోజున ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో హృదయపూర్వకంగా వారిని అభినందిస్తున్నాను. వారు సభాధ్యక్ష పదవి స్వీకరించి ఆ కుర్చీలో కూర్చున్నప్పుడు ఎంతో హుందాగా, చాలా నిండుగా, ఎంతో చూడాగా, సభా గౌరవం ఇనుమడించే విధంగా ఏ రకంగా పని చేశారో ప్రతి ఒక్కరికి తెలుసు.

ఇప్పుడు ఏకగ్రీవంగా ఎన్నికయినారు తప్ప ఇంతకు ముందునుంచి అటువంటి వ్యక్తి ఆ అధ్యక్షస్థానములో కూర్చుంటే బాగుంటుందని అందరికి అన్పిస్తూ వుండేది. సరళ స్వభావను గలవాడు, సహృదయుడు. స్నేహశీలి. అందరి అభిమానాన్ని చాలా సులువుగా పుచ్చుకొన్న ప్రతిభావంతుడు. దఢత కలిగిన వ్యక్తి దీక్షాపరుడు. అన్ని విధాల అర్హుడైన యీ వ్యక్తిని, యీ పెద్దను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భములో హృదయపూర్వకంగా అభినందిస్తూ ఇది కాలాలపాటు ప్రజలి, పెద్దల మన్ననలు పొందుతూ యీ పదకు కీర్తి ప్రతిష్టను తీసుకువస్తారని మనఃపూర్వకంగా నమ్ముతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వి శోభనాద్రీశ్వర రావు:--అధ్యక్షా, అగరాల ఈశ్వర రెడ్డి గారు 1-00 p. m.
యీ రోజు ఉపసభాపతిగా ఎన్నిక అయినందుకు పరిపూర్ణమైనటువంటి హర్షాన్ని వ్యక్తం చేస్తున్నాను. గతంలో కూడ, తమరు లేనప్పుడు గాని లోగడ స్పీకరుగా కోడయ్య చౌరిగారు వున్నప్పుడు డిప్యూటి స్పీకరుగా ప్రభాకర రెడ్డిగారు వున్నప్పుడు, వారిద్దరు లేనప్పుడు, అప్పుడప్పుడు వారు సభా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. చాలా ఓర్పుతో ఇటువంటి సిట్యుయేషనులో అయినా నవ్వుతూ ప్రశాంతంగా సభా కార్యక్రమాలను జాగ్రత్తగా నిర్వర్తించుకుంటూ వచ్చారు. అటువంటి సమర్థుడు అయినటువంటి వ్యక్తికి యీ భాధ్యతను అప్పజెప్పడం చాలా సమంజసమైనటువంటి నిర్ణయం. ఇంతకుముందు మిత్రులు చౌదరి గారు శ్రీమతి గాంధీ గారు వచ్చిన తరువాత విషయాన్ని గురించి చెప్పారు వారు వుద్రేకతతో లేకవద్దు. ఈశ్వర రెడ్డిగారిని, మేము ప్రతిపక్షములో వున్నట్లుగా భావించి ఏకగ్రీవంగా రావడానికి ఒప్పుకున్నాం. అంతకుముందు పార్లమెంటులో గాని శాసనసభలో గాని డిప్యూటి స్పీకరు పోస్టును ప్రతిపక్షాలకు యిచ్చారు. వారి నాయకురాలు వచ్చిన తరువాత దానిని మార్పు చేశారు. ఈశ్వరరెడ్డిగారు ప్రతిపక్షాంతో ఏకీభవిస్తారు, వారి ఆశయాలతో ఏకీభవిస్తారు అని మా మనిషిగా భావించి ఏకీగ్రీవంగా ఎన్నుకోడానికి సహకారం యిచ్చాం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ప్రధాన సమస్యలను ప్రతిపక్షాలతో సంప్రదించి చేస్తామన్నారు. మీకు ఎక్కువ మంది ప్రజలు మద్దతు యిచ్చారు. మీరు ప్రభుత్వములో వున్నారు. మాకు తక్కువ మంది మద్దతు యిచ్చారు. మేము కొద్దిగా వున్నాము. మేము ఏదైనా విషయం చెప్పినా యీ రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికే చెబుతాము. అది ప్రధానమైన సత్యం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి, ప్రత్యేకంగా మనవి చేసేది, పార్లమెంటరీ వ్యవస్థలో కేంద్ర స్థాయిలోగాని రాష్ట్రస్థాయిలోగాని అటు ప్రధానమంత్రి, ఇటు ముఖ్యమంత్రి భుజస్కంధాలపై పరిపాలన భాధ్యత వుంటుంది. ప్రజలకు మంచి జరిగితే ఆ మంచి మీకే వస్తుంది, ఎక్కడైనా లోటుపాట్లు జరిగినా మీకేవస్తుంది. కాబట్టి వేరే రకంగా అనుకోవద్దు. ముఖ్యమంత్రి గారిపైన పరిపూర్ణ

మైన గౌరవముతో చెబుతున్నాను. మీరు ఎక్కువ సమయము ఇచ్చి ఈ సభలో వుండి చర్చలు వింటే మా సూచనలు సావధానం మంచి, చెడు మీ మనస్సులో నాటిపో తుంది. తరువాత వైలు వచ్చినప్పుడు నిర్ణయం తీసుకు టారు. మిమ్మలను బలవంతంగా యీ హౌస్ లో కూర్చోబెట్టలనేది మా ధ్యేయం కాదు. దయచేసి ఒకటి గుర్తించాలి. కొన్ని విషయాలకు బలపించి చర్చించి మంచి నిర్ణయాలు తీసుకున్నారు వాటిని అమలు పరస్తూ, ఎవిధ వ్యత్తులో కార్యక్రమాలు తీసుకొని రాలోయే మన్యలను దయచేసి అవి చిన్నవి అయినా చిన్నవి అయినా సకమంగా పరిష్కరించండి We are also for the people.

మేము కూడా మా ప్రాంతాల ప్రజల అభిమా ముతో ఎన్నిక కాబడిన వ్యక్తులము. బాధ్యత కలిగినవారమే. కేవలం రాజకీయ పార్టీల ఆలోచనతో గాకుండా ఆ ప్రాంత అభివృద్ధిని చేయడానికి మంచి జరపడం కొరకు కాస్త చర్చించి మంచి నిర్ణయాలు తీసుకొని రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకుపోవడానికి అవకాశం కలిగేట్లు సభను స్పీకరు గారు, డిప్యూటీ స్పీకరుగారు నిర్వహించ గలరని ఆశిస్తూ యీ సందర్భం లో ఈశ్వర రెడ్డిగారికి శుభా కాంక్షలు తెలియ జేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri A. Madan Mohan:—Mr. Speaker, Sir, I have known Sri Easwar Reddy for well over 11 years. We started our legislative career from the Opposition Benches and we used to sit on the same bench. Apart from the political issues that used to come up for discussion in this House from time to time I had occasion to understand him on his greater comprehension of men and matters. He is one of the few sober legislators this House has ever produced. Even from the benches of Opposition his criticism used to be with a sense of responsibility; probably he had anticipated that even in the coming years he would have to hold greater political positions with greater responsibility. His way of attack on the Treasury benches of those days used to be a constructive attack, not a destructive attack. He used to visualise himself as to what he would have done in case he assumed responsibility on the other side and make his criticism only to that extent. That speaks of his greater wisdom and maturity. Even now we see some of the Opposition members have that sense of responsibility. This House has a long history and in spite of the fact that it has had political tremors time and again when emotions were

highly charged, both Opposition as well as Treasury Benches have conducted themselves in a very dignified and mature fashion. Mr. Speaker, sir, for the office you have assumed there is a legacy behind and our beloved Chief Minister has very rightly chosen you as well as Mr. Easwar Reddy to these August offices. In your absence, the void that would otherwise be created would be appropriately filled by Sri Easwar Reddy who, I am sure would conduct himself with the same dignity poise and maturity as you did. I congratulate him on this occasion.

(శ్రీ బి. రామారావు:— అధ్యక్షా, ఈశ్వరరెడ్డిగారు ఉపసభాపతిగా ఎన్నిక అయిన సందర్భములో వారికి అభినందనలు తెలియజేస్తూ యీ వాతావరణాన్ని కలిగించినటువంటి మా నాయకులు (శ్రీ అంజయ్య గారికి తరువాత ప్రతిపక్షాల వారికి ధన్యవాదాలు తెలుపు తున్నాను. ఎవనిచే జనించు జగమెవ్వనిలోపలనుండు లీనమై అనుగాని ఎవనిచే నడుచుడే యీ సభ, ఎవరి చేతిలో లీనమై వుండే సమయం, ఆ సమయంబుకై ఈశ్వరున్ వేడెదన్.

మిస్టరు స్పీకరు:—మైము ఎక్కువ యివ్వమనా?

(నవ్వులు)

(శ్రీ బి. రామారావు:—ప్రతిపక్షాలు పిలిస్తే పలుకవద్దు, వినవద్దు అనుగాని మా పక్షమువారు కూడ పిలిస్తే పలకాలి అని. కాస్త పిలుపునివమని అర్థిస్తున్నాను. ఈ సందర్భంలో చాలా మంది వారిని గురించి చెప్పారు ఎక్కువ సమయం తీసుకోను. వారు ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ వుంటారు. వారితో ఎక్కువగా పరిచయం లేదు. ఈ మూడు సంవత్సరాల నుండే పరిచయం వున్న వ్యక్తులు వారి గురించి చెప్పారు ఈ సభను ప్రభాకరరావు గారు ప్రతిభావంతంగా నడుపుతున్నారని అనుకుంటున్నాము. అట్లాగే ఈశ్వరరెడ్డిగారు కూడ ఆ సంప్రదాయాలతో నడుపుతారని ఆశిస్తూ వారికి భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలను కలుగజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, తమరు, ఇప్పుడు ఏకగ్రీవంగా ఎన్ని 1-10 p. m.
కైనటువంటి (శ్రీ ఈశ్వరరెడ్డిగారు 1967 నుంచి 1972 వరకు పరిషత్తులో ఉండి మనమందరం నడిపించినటువంటిది ఇప్పటికి నాకు జ్ఞాపకం వస్తున్నది. (శ్రీ ఈశ్వరరెడ్డి గారిని అప్పటినుంచి నేను బాగా ఎరుగుదును. వారుసభయొక్క కుంచితత్వాన్ని నిలబెట్టే విధంగా పరిషత్తులో కూడా వ్యవహరించారు. ఇప్పుడు వారిని అధికార పార్టీ నుంచి చూడడం జరిగింది. ఆ తరువాత సభాధ్యక్షులుగా మిమ్ములను, (శ్రీ ఈశ్వరరెడ్డిగారిని ఉపాధ్యక్షులుగాను ఇప్పుడు చూడడం జరుగుతున్నది. ప్రతిపక్షం యొక్క భావాలు ఎట్లాగుంటాయో మీరు స్వయంగా ప్రతిపక్షంలో ఉండి వెళ్లిన వారు కనుక తప్పకుండా అర్థం చేసుకొని సభయొక్క గౌరవాన్ని ఇనుమడించే విధంగా వ్యవహరిస్తున్నారనడంలో ఎవరికి సందేహం లేదు. అదేవిధంగా (శ్రీ ఈశ్వరరెడ్డిగారు కూడా వ్యవహరిస్తారని నేను పంపూర్ణమైన ఆశతో ఉన్నాను. ప్రభుత్వ పక్షం అనేది ఉంది. ప్రభుత్వ పక్షంలో ఉన్న సభ్యులకు ఇక్కడ

మాట్లాడకున్నా అధికారంలో కొంత భాగం ఉంది కనుక కొన్ని వ్యవహారాలను నడుపుకొని పోయే అవకాశం ఉంటుంది ప్రతిపక్షాలకు జరిగినటువంటి లోపాలను ఎత్తి చూపే బాధ్యత ఉంటుంది. దానితోబాటు ఏవైనా విషయం ఉంటే ఇక్కడ చెప్పడం తప్ప వారికి వేరే అవకాశం ఉండదు. ప్రతిపక్షంవారు అవకాశం కావాలని కోరడంలో తప్పేమీ లేదని నేను భావిస్తున్నాను. ప్రతిపక్షం అనేది తప్పులు ఎత్తి చూపించడానికి, మేము చేప్పేది ఏదో పొలిటికల్‌గా చెబుతున్నామనే దృష్టితో కాకుండా అందులో వాస్తవం ఉందా, లేదా అని పరిశీలించి దానిని సరించుకుంటే ప్రభుత్వానికి పరిపుష్టి పెరుగుతుంది. పరిజలకు ఉపయోగపడుతుంది. అందుచేత ప్రతిపక్షానికి ఎక్కువసైము ఇవ్వడంలో తప్పేమీలేదు. ఒక్కొక్కసారి అధ్యక్షులవారికి, ఉపాధ్యక్షులవారికి కొంటి పరిస్థితి ఉంటుంది ఉభయ పక్షాలనుంచి వచ్చే ఒత్తిడిని తట్టుకొని వ్యవహారాన్ని నడిపించవలసి ఉంటుంది. అది సభయొక్క గౌరవాన్ని ఇనుమడింప చేయడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి విషయానికి ఉన్నటువంటి ప్రాముఖ్యతనుబట్టి సమయం కేటాయించాలని, తప్పకుండా మీరుభయులు సభయొక్క గౌరవాన్ని ఇనుమడించే విధంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నాను. అందువల్లే ఈ ఏకగ్రీవ ఎన్నిక సాధ్యమైందని మనవి చేస్తున్నాను. శ్రీ ఈశ్వరరెడ్డిగారు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ నెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఎ. వీరప్ప :— ఆధ్యక్షా, శ్రీ ఈశ్వరరెడ్డిగారు నాకు చాలా రోజుల నుంచి మిత్రుడు. ఆయన డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక కావడం నాకు ఒక విధంగా ఆనందం, మరొక విధంగా విచారం ఉంది. ఆయన ఎప్పుడూ నిండుగా నవ్వుతూ ఉండే మనిషి. ఆ సీటులో కూర్చున్నప్పుడు బాధలకు గురిఅవుతాడేమో ననేబాధ ఉంది. శాసనసభ్యులంతా ఆసీటు వంకే చూస్తూ ఉంటారు. ఆ సీటులో ఉన్న అధ్యక్షులు ఎంతోమందిని చూసుకోవలసివుంటుంది ఆ సీటు చాలా బాధ్యతాయుతమైనది. ఆయనకు చిరునవ్వు ఉంది కనుక ఆ నవ్వుతో వాటినన్నింటిని ఎదుర్కొంటాడనే నమ్మకం నాకు ఉంది. నెల్లూరులో పెళ్ళి చేసుకున్నందుకు ఈశ్వరరెడ్డిగారు ముందుకు వచ్చాడని శ్రీ జనార్దనరెడ్డిగారు అన్నారు. అయితే డెప్యూటీ స్పీకరుతో ప్రారంభం అయింది. ఆనంతపురంలో పెళ్ళి చేసుకుంటే ఇంకా ఎక్కువ ఆయ్యేవాడేమో. ప్రతిపక్ష సభ్యులు స్పీకరు విషయంలో అయితేనేమి, డెప్యూటీ స్పీకరు విషయంలోనైతేనేమి ముఖ్యమంత్రిగారు మంచి నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. అందరూ కలసి వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మాకెంతో సంతోషంగా ఉంది. ఈ శుభ సమయంలో శ్రీ ఈశ్వరరెడ్డిగారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

మిస్టరు స్పీకరు:— ఈ శుభ సందేశాలు రెండు నిముషాలు ఆపి ఆరోగ్యశాఖా మాత్యులైన శ్రీ మదన్ మోహన్‌గారు కాలేజీ ఎడ్మిషన్స్ గురించి ఏదో స్టేట్ మెంటు చేస్తారట, అది విందాము.

శ్రీ ఎ. మదనమోహన్ :— అధ్యక్షా, మీ అనుమతితో ఈవిషయం చెబుతున్నాను. ఈ సభ్య ఇక్కడ వచ్చిన చర్చను దృష్టిలో ఉంచుకొని స్కూల్ వర్డు చాన్స్, సెడ్యూల్డు కాస్టు, సెడ్యూల్డు ట్రైబ్సుకు చెందిన విద్యార్థులకు 10 సీటు సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ఇచ్చే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దీని మీద క్యాబినెట్ లో మేము చర్చించుకున్న తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. మెరిట్‌ను ప్రయారిటీగా పెట్టుకొని ప్రపోర్షనల్‌గా మూడు రీజియన్సును దృష్టిలో ఉంచుకొని చేయాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. కనుక మీరు మీ ప్రపోజల్స్‌లో అపోజిషన్ వారిని ఎప్పుడు మీటింగుకు పిలిస్తే అప్పుడు నేను గవర్నమెంటు తరపున హాజరై వారితో చర్చలు జరిపి ఒక నిర్ణయానికి రావచ్చునని మనవిచేస్తున్నాను.

श्री शिवलाल —अध्यक्ष महोदय। वास्तव मे आज कादिन सदन के लिए सौभाग्यशाली है। आज ईश्वर रेड्डी साहब सदन के एक सभापति चुने गय है। इस अच्छ वातावरण मे आनन्दमय मे हम को भी विभोर होता है। ईश्वर रेड्डी साहब की चरित्र बडा अच्छा चरित्र है अध्यक्ष महोदय आपके ऊपर तिरगा झडा और उसके उपर सत्यमेव जयते ऋा एम्बलम है भगवान की नाम आता हे। और आप भी तिरुपति के देवस्थान से निर्वाचित होकर आए है जहा लार्ड वेकटश्वरा की अस्थान है। कल तक आप हमारे मित्र थे और आज उप सभापति चुने गए है। आप को अच्छ व्यावहारिक वातावरण मे अपने हाथ मे परिवर्तन लेना पडगा। मै इस अच्छ अवसर पर हमारे मुख्य मत्री जी भी को बधाई देना चाहता हू कि उन्हो ने एक एसे व्यक्ति को उप सभापति के लिए चुना है हमारे विरोधी पार्टी के नेता भी उन्हे पूरण रूप से मान्य है। वैसे तो आप चरमैन के रूप मे यह कुर्सी सभालते रहे है। अब आप के कन्धो पर जिम्मेदारी आ पडी है तो मुझ विश्वास कि आप इस सदन मे अच्छ निर्णय लाएग जिस तरह पहले वासुदेवराव जी नायक . . . डिप्यूटी स्पीकर की हैसियत मे लाया करते थे। मुझ विश्वास है कि आप इस बात का खयाल रखेग कि सरकार की ओर से दलित जातियो हरिजनो ,गिरिजनो को पूर्ण रूप से समर्थन मिलेगा। उनके रिप्रजन्टट्यूज को अपने मसायल पेश करने का पूरा अवसर मि मिलेगा। इतना कहते हुए मैं फिर से बधाई देता हू और आपको धन्यवाद देता हूं।

మిష్టర్ స్పీకర్ :—దయచేసి వినండి. దాదాపు ఇంకా 20 మంది పేర్లు ఇచ్చారు. ఇంతమంది వారిని గురించి మాట్లాడడానికి అవుర్దా చూపించారు అంటే వారి గొప్పతనం చెప్పక చెబుతోంది, కాని నా అవుర్దా ఏమిటంటే వారు ఇదివరకు ఈ స్థానంలో చాల సార్లు కూర్చున్నా ఇప్పుడు డిప్యూటీ స్పీకరుగా ఈ రోజు సమావేశాన్ని కండక్టు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయము. వారికి ఆ అవకాశం ఇక మనం ఇవ్వాలి. దయచేసి నన్ను మన్నించండి 1-20 p. m.

శ్రీ కె. వెంకట రామయ్య :—అధ్యక్షా, ఒక మిత్రుడుని అభినందించడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు. ఈశ్వర రెడ్డిగారు డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక కావడం చాల సంతోషమైన విషయం. ఈ విధాన సభ అనే

ఒక పవిత్రమైన దేవాలయంలో మీరు ఇద్దరు పూజార్లు. మేమంతా భక్తులము. మీ యొక్క ఆధీనంలో ఈ పేద ప్రజల భవిష్యత్తును తీర్చి దిద్దడానికి కంకణము కట్టుకున్నాము కాబట్టి ఆశ్రిత బంధుజన పక్షపాతము లేకుండా ఏమాత్రము జంకు లేకుండా నడుపుతారనే ధైర్యము మాకు ఉంది. ఈ పక్షానికి ఈ పక్షానికి అందరికి కావలసిన వ్యక్తి ఈ ఈశ్వరరెడ్డి. హాలా ఎంతోమందిని ప్రేమించిన ఈ వ్యక్తి. వారు డిప్యూటీ స్పీకరుగా మంచి పేరు తెచ్చుకుంటారని ఆశిస్తూ వారికి నేను అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. సత్యన్నారాయణ :- అధ్యక్షా, ఈశ్వరరెడ్డిగారు డిప్యూటీ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంలో చాలా ఆనందదాయకముగా ఉన్నది. వారు 46 సంవత్సరములు దాటిన వయస్సులోనే వారు డిప్యూటీ స్పీకరు కావడం ఒక ప్రత్యేకత. అంతేకాకుండా వారు మంచి ఎకడమీషియన్‌గా, అగ్రికల్చరిస్టుగా, అడ్వొకేటుగా, ఐ.ఎన్.టి.యు.సి. లీడరుగా వివిధరంగాలలో రాజకీయాలలో అనుభవము ఉన్న వ్యక్తి. వారు ఈ శాసన సభకు కొత్త ఏమీ కాదు. పేనలాఫ్ చైర్మన్ లో ఒకరుగా ఉండి మీరు లేని సైమ్‌లో సభను ఎంతో హుందాగా నడిపించారనే విషయం అందరికి తెలుసును. అందువలనే ఈ నాడు ప్రతి పక్షాలు కూడా సహకరించి వారిని తప్పకుండా డిప్యూటీ స్పీకరు చేయాలని వారిమీద వారికి అభిమానం ఉన్నదనేది నిర్వివాదం. దానిని గమనించే ముఖ్యమంత్రిగారు తగిన వ్యక్తిని ఎన్నిక చేశారు అనడంలో ఎలాంటి సందేహము లేదు వీరు సహృదయులు, సహనశీలి. ఈ సభలో వారు కొన్ని సమయాలలో నిర్మొహమాటంగా వ్యవహరించవలసికూడా వస్తుంది. వారు ఇరు పక్షాలను బాగా చూసి ఈ సభను బాగా నడిపి ఈ దేశములోనే ఈ ఆంధ్ర ప్రదేశ్ శాసన సభకి పేరు తెచ్చి కొనసాగించగలరని విశ్వాసం మాకు ఉంది. వారికి ఈ సందర్భంగా నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ దేవుడు వారికి ఆయురారోగ్యాలు కల్గజేసి ఇంకా మంచి భవిష్యత్తును ఇవ్వాలని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. శాస్త్రిరాజు :— అధ్యక్షా, ఇప్పుడు ఏకగ్రీవంగా మన ఈశ్వర రెడ్డి గారు ఎన్నిక అవడం చాల సంతోషమైన విషయము. వీరిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకోవడంలో వీరి గట్టితనము. ముఖ్యమంత్రిగారి మంచితనము కూడా బయట పడింది. వారి ఎదురుగా మనం మాట్లాడడం వారికి చాల ఇన్‌కన్వీనియంటుగా వున్నట్లు వారుకూర్చోవడంలోనే గ్రహించాను. ఆ రకంగా ఇన్‌కన్వీనియన్సు కాస్త పోగొట్టి ఈ డిప్యూటీస్పీకర్ పదవిలో వున్న లక్ష్యమిటో చెప్పి ముగిస్తాను. ఇదివరకు జగన్నాధరావుగారు డిప్యూటీస్పీకరుగా వుండి ఇప్పుడు మంత్రి అయినారు ప్రభాకర రెడ్డిగారు కూడా డిప్యూటీస్పీకరుగా వుండి మంత్రి అయ్యారు. అటువంటి లక్ వారికి కూడా వుంటుందని ఆశిస్తూ వారిని అభినందిస్తున్నాను.

شری غلام صمدانی :- جناب اسپیکر صاحب - ہم لوگ ہر کام اللہ کے نام سے شروع کرتے ہیں تاکہ کام میں خیر و برکت ہو سکے - آپ کے نام میں بھی

بھی ایشور کا نام ہے اس لئے میں امید کرتا ہوں کہ آپ کا ہر کام اچھا ہوگا۔ میں خصوصاً اس لئے بھی ان کو مبارکباد دیتا ہوں کہ ان کے ساتھ ہم کو کام کرنے کا موقع ملا بی۔ یو۔ سی۔ کمیٹی کے سلسلہ میں انہوں نے ہمیں تروپتی بھی بلایا تھا میں اپنے دوست ایشور ریڈی صاحب کو ان کے ڈپٹی اسپیکر منتخب ہونے پر مبارکباد دیتا ہوں۔

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :— అధ్యక్షా, ఈశ్వర్‌రెడ్డిగారు డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక అయినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ఈశ్వర్‌రెడ్డిగారిది నాది ఒకే తాలూకా. చంద్రగిరి తాలూకా. ఇప్పుడు నేను వుండే నియోజకవర్గం ఒకప్పుడు వారిదే నేను ఏ నియోజకవర్గానికి వెళ్లినా ప్రజలు వారిని గురించి చాలా గొప్పగా చెబుతూ వుంటారు తిరుపతిలో కూడా చెబుతూ వుంటారు. ఎప్పుడూ నవ్వుముఖముతో ప్రజ మీద చాల ఆభిమానంతోను వుంటారు ఈశ్వర్‌రెడ్డిగారిని ఈ పదవికి ఎంపిక చేసినందుకు నేను ముఖ్యమంత్రి గారికి నా ధన్యవాదాలు తెల్పుకుంటున్నాను వీరికి ఈ పదవి ఎప్పుడో రావలసింది ఇంతకు ముందు వారు స్టేటులో అత్యంత మెజారిటీతో ఎం.ఎల్.ఏగా ఎన్నిక అయినారు వీరు డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక అగునందుకు ఇక్కడ ఎం ఎల్.ఏలే కాకు డా తిరుపతి ప్రజలు కూడా చాల ఆనందడతారని తెలియ జేస్తూ వారు ఇంకా అభివృద్ధిలోనికి రావాలని తద్వారా ప్రజల దరికి సేవ చేయాలని కోరుకంటూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— అధ్యక్షా, ఈ రోజు మా మిత్రుడు సహచరుడు పది సంవత్సరాలుగా రాజకీయాలలో కలిసి పనిచేస్తున్నటువంటి మా పన్నిహితుడు ఈశ్వర్ రెడ్డిగారు ఏకగ్రీవంగా డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక అయినందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను. వారికి నా అభినందనలు తెలుపుతున్నాను. ఇది మా జిల్లాకు గర్వకారణం. మా జిల్లాలో చాలమంది పెద్దలు మంచి పదవులకు పోయి మంచి ఘనతను గౌరవాన్ని సంపాదించుకున్నారు. శ్రీ అనంతశయనం అయ్యంగారు రాజకీయంగా పెద్ద పదవులకుబడి సంపాదించుకొని మంచి డిప్యూటీ స్పీకరు, స్పీకరుగా మంచి గౌరవాన్ని పొందారు. అదే విధంగా శ్రీ సంజీవరెడ్డిగారు రాజకీయాల నుండి ఇంటికిపోయి మరల కాళహస్తి నియోజకవర్గంమంచి వచ్చి స్పీకరు అయినారు మంచి స్పీకరుగా మంచి పేరు ప్రతిష్టలు వారికి అందివాయి. నామిత్రుడుకి, ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యగారికి నాధన్యవాదాలు అర్పిస్తున్నాను.

*

شری وقار آغا :جناب اسپیکر صاحب ۔ میں شری ایشور ریڈی صاحب کو ان کے ڈپٹی اسپیکر منتخب ہونے پر دلی مبارکباد پیش کرتا ہوں ۔ ہماری اسمبلی آندھرا پردیش کا دل ہے تو اسپیکر اور ڈپٹی اسپیکر کی کرسی اس کا دماغ ہے۔ اس لئے جو کرسی دماغ کی حیثیت رکھتی ہے تو اس کا صحیح استعمال ہونا چاہئے۔ مجھے امید ہیکہ حکومت اور اپوزیشن کے ممبروں کے ساتھ مساویانہ سلوک کیا

جائیگا۔ اور اس سلسلہ میں آپ کو اپوزیشن کے تعاون کی ضرورت ہوگی۔ میں
اپنے دل کی گہرائیوں کے ساتھ آپ کو ۔۔۔۔۔

శ్రీ పి. జంగారెడ్డి :—అధ్యక్షా, మీరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇప్పుడే వచ్చాను. ఈశ్వరరెడ్డిగారు డిప్యూటి స్పీకరుగా ఎన్నిక అయినందుకు చాలా సంతోషము. వారు మేము కలిసి 1967 నుంచి 1972 వరకు వారు ఎం. ఎల్. ఎ గా ప్రతి కాలంతో పాటు ఉండేవారు. అప్పటినుంచే వారు పేనల్ ఆఫ్ చైర్మన్‌లో ఉండడం వారు ఆ స్థానంలో కూర్చున్నప్పుడు చెన్నలాగ ముద్దలాగ బాగా నడిపేవారు. మీరు ఏ విధమైన పట్టుదలతో ఈ పదవిని నడిపిస్తున్నారో అదే పట్టుదలతో వారు కూడా ఈ పదవిని నడుపుతారని ఆశిస్తూ వారికి భగవంతుడు శక్తిసామర్థ్యాలు ఇవ్వవలసిందిగా కోరుతూ మా పార్టీ తరపున వారిని అభినందిస్తున్నాను.

1-30 p. m. శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి —సభాధ్యక్షులు, ముఖ్యమంత్రిగారు, సభానాయకులు ఇతర నాయకులు, ప్రతిపక్షనాయకులు, మిత్రులారా: ఈ దినం మీరందరూ కలిసి నన్ను డెప్యూటీస్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు, తరువాత మీరందరూ నాకు శుభాకాంక్షలు తెలిపినసందర్భంలో మీ అందరికీ నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. మన నాయకులు చెప్పినట్లు-పదో ఏన్. ఏమ్. ఆర్. అపాయింట్‌మెంట్‌గా ఇప్పటివరకు సభా నిర్వహణ చేయడం జరిగిందని వారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు కడు ప్రశంసనీయులు. ఇతడు ఏట్లా మెలుగుతాడు అసెంబ్లీలో ఆ సీటు మీద కూర్చున్నప్పుడు, అని చూసి, ఆ మంచితనం, ఆర్ద్రత ఇతనికి ఉందని వారు భావించిన తరువాత ప్రతి కార్నర్ నుంచి ప్రశంస వచ్చిన తరువాత వారు నిర్ణయం తీసుకున్నారేమో అని నేను అభిప్రాయపడుతున్నాను. ఆయన దానినిబట్టి-ఒక శ్రామికవర్గమునకు చెందిన నాయకుడు-పరైన నిర్ణయం తీసుకున్నాడో లేక ఇక రాబోయే కాలంలో వా పరిస్థితి ఏట్లా ఉంటుందో-ఆప్పుడు నేను ఏదో కొంత పోస్టీ నిర్ణయం తీసుకున్నానని అనుకుంటారో వారికు తెలియదు. పలువురు పెద్దలు ప్రశంసలు చెప్పాగ. నేను పెద్ద పద్వకేటును అన్నారు నేను రికార్డు మీద పెద్ద పద్వకేటును పెద్దగా ప్రాక్టీసు చేసింది లేదు. ఒక సీనియర్ దగ్గిర ఉన్నాను బాలిటికల్ సైన్సు చదువుకొన్నాను. సభా సాంప్రదాయాలు, కన్వెన్షన్సు, కొంత తెలిసినవాణ్ణి ప్యానల్ ఆఫ్ చైర్మన్‌లో కూడా కొంత కాలం ఉండడం జరిగింది Experience is a better school ఆరిస్టాటిల్ తత్వశాస్త్రాలు చదివాను. అనుభవంవల్ల సభను పకమంగా నడిపించే శక్తి వాకు ఉందని నమ్మకం ఉంది నేను రేపాల గోపరథరామి రెడ్డి గారిని కలుసుకోవడం జరిగింది. వాను ఏమి సూచనలు రూలింగ్స్ ఇచ్చేస్తున్నావు అన్నారు. బాగా ప్రాక్టిసు చేసే లాయర్, ఆ రూలింగ్స్ చూసి వారి అభిప్రాయం చెప్పమని, ఏమన్నా తప్పులుంటే చెప్పమని నేను కోరినప్పుడు-వారు బాగానే ఉన్నాయి, కొంత మే పార్లమెంటరీ ప్రాక్టీసు, సంప్రదాయాలు బాగా చదువు, మంచి రూలింగ్స్ ఇచ్చే ప్రయత్నం చేయి అని సలహా ఇవ్వడం జరిగింది. ఇంత పరిస్థితి వాకు అప్పచెప్పినదానికి, ముఖ్యమంత్రిగారు వాకు ఇంకా కార్యకలు

పొట్టిందుకు— నేను నిష్పక్షపాతంగా నిస్వార్థంగా నడుపుతానని మనవి చేస్తున్నాను. ప్రతిపక్షాలకు ఒక మాట చెపుతున్నాను. మీరు ఇవ్వవలసిన టైములో మీకు ఏ రోజు తక్కువ చేయలేదు, పాయింట్ ఉండగానే మనవి చేస్తున్నాను. నాకు ఇటువైపు ఎవరూ సహకరించడం లేదండి వంద శాతం నాకు టైము ఇవ్వలేదని మాట్లాడుతున్నానని అన్నారు. తమరు దగ్గరకు పిలిచి మాట్లాడాలి లేకపోతే ఇటువైపు ఉండే సభ్యులు అభ్యంతరం చెప్పారు. మీరు కూర్చోండి అంటే ఆయన లేచిపోయాడు. ఇటువంటివి పెద్దగా పట్టించుకోకూడదు. సహనం ప్రదర్శించాలి, కన్వెన్షన్సుతో సభను నడిపిస్తానని మనవి చేస్తున్నాను. ఈ సభకు అంతరాయం లేకుండా చేస్తానని సమ్మతం తెలిపి, మీ సహకారం కోరారు. వారి ప్రకటనకు హర్షధ్వానాలు తెలుపుతున్నాను. మీ సహకారం ఉంటే రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని సక్సెస్‌ఫుల్‌గా నిర్వహిస్తాను. చాలామంది సభ్యులు వెళ్ళిపోవడం వల్ల నాకు అలా ఉందో లేదో గానీ ఆ పాయింట్ రీచ్ అయేందుకు కృషి చేస్తాను. In my own humbility, I will try my best to keep it going and get this Assembly to the red letter day. అందరికీ నా ధన్యవాదాలు మళ్ళీ సారి తెలుపుతూ ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో నాకు మర్యాద చేసిన మీ అందరికీ థాంక్స్ చెప్పి సెలవు తీసుకోవటున్నాను.

ANNOUNCEMENT

re : Messages from the Chairman, Legislative Council.

(Mr. Deputy Speaker in the Chair.)

Mr. Dy. Speaker :— There are three messages received from the Chairman, Legislative Council.

1. In accordance with Rule 145 (v) of Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the Andhra Pradesh Appropriation Bill, 1981 (L A. Bill 19/1981) which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 26th March, 1981 and transmitted to the Legislative Council for its recommendation, duly signed by me and state that this House has no recommendations to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill.

2. In accordance with Rule 147 of Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Grama Panchayats (Amendment) Bill, 1981 (L. A. Bill 16/1981) as

passed and agreed to by the Legislative Council on 26th March, 1981 without any amendment and signed by me.

3. In accordance with Rule 147 of the Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of he Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Amending Bill, 1981, I. A. Bill 15 of 1981 as passed and agreed to by the Legislative Council on the 26th March 1981 without any amendment and signed be me.

(Sd.) Mukhasir Shah, Chairman.

1.40 p. m The House now stands adjourned till 8-30 a.m. on Monday, the 30th March, 1981.

(The House then adjourned till half past eight O' Clock on Monday, the 30th March, 1981.)

CONTENTS—(Contd.)

PAGES.

Non-Official Business :

Bill ;

re : The A.P. Land Reforms (Ceiling on Agricultural Holdings) Amendment Bill, 1981. .. 19

Resolutions :

1. Need for legislation regarding trial and taking action against those who misappropriate public funds. .. 11

2. Need for extra-assistance to the victims of hail-storm from 10th to 13th March, 1981. .. 21

Election of the Deputy Speaker. .. 21

Felicitations to the Deputy Speaker. .. 21

Announcement :

re : Messages from the Chairman, Legislative Council. .. 226